ప్రజాశక్తి
శుక్రవారం 29 నవంబర్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కొందరికే పరిశ్రమ

- సామాన్యులకు అందని ఎంఎస్ఎంఇ యూనిట్లు
- బ్యాంకర్లకు ష్యూరిటీ ఇవ్వలేకపోతున్న నిరుద్యోగులు
- ప్రచారం అధికం - ప్రయోజనం పరిమితం
- ఔత్సాహికుల్లో నిరుత్సాహం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థల ఏర్పాటుకు నిరుద్యోగులకు తగిన అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వం కొన్నేళ్లుగా ఊదరగొడుతున్నా ఆచరణలో అవి కొంత మందికే దక్కుతున్నాయి. ఈ సంస్థల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ముద్రా రుణాలు ఇప్పటికే చిన్న తరహా వ్యాపార రంగంలో స్థిరపడిన వారికి, వారి బంధువులకు మాత్రమే దక్కుతున్నాయి. కొత్తవారికి అవకాశం దక్కడం లేదు. చాలా మందికి బ్యాంకర్లు ష్యూరిటీ అడుగుతుండటంతో ఎక్కువ మంది ష్యూరిటీ సమర్పించలేక రుణాలు పొందలేకపోతున్నారు. అయితే ఒకసారి చిన్న వ్యాపారంలో స్థిరపడి సంబంధిత బ్యాంకులో లావాదేవీలు నిర్వహిస్తున్న వారికే బ్యాంకర్లు అవకాశం ఇవ్వడం ద్వారా తమ లక్ష్యాలను పూర్తి చేసుకుంటున్నట్టు చూపుతున్నారు.

ముద్రా రుణాలు ఇప్పటి వరకు గరిష్టంగా రూ.10 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉంది. ఈ ఏడాది నుంచి ఈ మొత్తం రూ.20 లక్షలకు పెంచారు. కనీస మొత్తం రూ.50 వేలు, గరిష్ట రుణం రూ.20 లక్షలు నిర్ధారించారు. స్టాండ్ అప్ ఇండియా పథకంలో ఎస్సీ, ఎస్టీ, మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సహించే పథకం ద్వారా చిన్నతరహా యూనిట్ల స్థాపనకు రూ.10 లక్షల నుంచి రూ.కోటి వరకు రుణం ఇస్తారు. వీరికి కూడా ష్యూరిటీ సమస్య వెంటాడుతోంది. ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకం (పిఎంఇజిపి) పథకంలో సబ్సిడీ రుణాలు ఇస్తున్నట్టు చెబుతున్నారు. జనరల్ కేటగిరిలో పురుషులకు పట్టణ ప్రాంతాల్లో 15 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 25 శాతం సబ్సిడీ ఇస్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పట్టణ ప్రాంతాల్లో 25 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 35 శాతం సబ్సిడీతో విద్యార్హత, ఉత్పత్తి తయారీ సామర్థ్యం ప్రాతిపదికన గరిష్టంగా రూ.10 లక్షలు రుణం ఇస్తున్నారు. సూక్ష్మ, ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనకు పలు ప్రోత్సహకాలు ఉన్నాయని అధికార వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన పారిశ్రామిక విధానం ద్వారా చిన్న పరిశ్రమలకు రూ.7.5 కోట్లు, మధ్య తరహా పరిశ్రమలకు గరిష్టంగా రూ.37.5 కోట్లు రుణం అందివ్వనున్నారు. ఈ మేరకు జిల్లా వారీగా అవగాహన మేళాలు నిర్వహించాలని ప్రభుత్వం జిల్లా అధికారులను ఆదేశించింది. ఈనెల 30న నరసరరావుపేటలో ఎంఎస్ఎంఇ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు తెలిపారు.

నేటి నుంచి వ్యాపార గణన

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థల గణన కార్యక్రమం శుక్రవారం నుంచి జరగనుంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఎపిఐఐసి) జోనల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజరు ఆధ్వర్యంలో ఈ సర్వే జరగనుంది. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్లు జిల్లా కలెక్టర్లకు సర్వేకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేయాలని ప్రభుత్వం సూచించింది. వ్యాపారులు, సేవారంగం, తయారీ రంగంలో ఉన్న అన్ని రకాల వ్యాపార వర్గాలు 'ఉద్యం' పథకం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోనేలా చూడాలని ప్రభుత్వం నిర్ధేశించింది. రిజిస్ట్రేషన్‌ను పాన్ కార్డున్నా, లేకున్నా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. వ్యాపార రంగంలో ఉన్న అన్ని వర్గాల వారు ఈ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని, తద్వారా ఏ వ్యాపారంలో ఏంతమంది భాగస్వాములు ఉన్నారు? ఇంకా ఎంత మందికి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థల స్థాపనకు అవకాశం ఉంటుంది? ఏయే వ్యాపారాలకు ఏయే ప్రాంతాల్లో అవకాశాలు ఉంటాయో? కూడా గుర్తించాలని ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.

రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి కార్యక్రమాలను, సొంత వ్యాపారాలను అభివృద్ధి దిశగా నడిపించేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ఆయా వర్గాలకు ప్రభుత్వం నుండి కలిగే ప్రయోజనాలను ఎప్పటికప్పుడు తెలపడానికి ఈ గణన ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రుణ సౌకర్యం, మార్కెటింగ్‌పై అవగాహన పెంచేందుకు, నైపుణ్య పెంపునకు సంబంధించిన అన్ని అంశాలపై ఎప్పటికప్పుడు అధికారులు తగిన చేయూతనిస్తారని చెబుతున్నారు. ఈ మేరకు గురువారం సచివాలయంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులతో సమీక్షించారు. రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చే వివిధ రకాల పారిశ్రామిక పథకాల వల్ల కలిగే ప్రయోజనాలన్నింటికీ ఉపయోగపడుతుందని మంత్రి చెప్పారు.

జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద నివాళుర్పిస్తున్న కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు

జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం

- జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ప్రజా ప్రతినిధులు
- 134వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

ప్రజాశక్తి-గుంటూరు

ఆనాటి సమాజంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి కొనియాడారు. గురువారం మహాత్మ జ్యోతిబాపూలే 134 వర్ధంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ ట్రావెలర్ బంగ్లా ఆవరణలోని విగ్రహానికి కలెక్టర్ నాగలక్ష్మి, జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టీనా, ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నసీర్ అహ్మద్, నగర కమిషనర్ పి.శ్రీనివాసులు, డిఆర్‌ఒ ఖాజావలి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మహిళా విద్య కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని, 1848లోనే ఆయన తన భార్య సావిత్రిబాయిపూలే కుటుంబంలోని మహిళలను విద్యావంతులను చేయటంతోపాటు, మహిళల కోసం ప్రత్యేకంగా పాఠశాలను ప్రారంభించారని చెప్పారు. మహిళా విద్యకోసం ఆనాడు మహాత్మ జ్యోతిబాపూలే చేసిన కృషివల్ల నేడు మహిళలకు విద్యాహక్కు వచ్చిందని, దీనికి పూలే దంపతులకు మహిళలందరూ రుణపడి ఉండాలని అన్నారు. ఆ

2లో

పంచమ వర్ధంతి



కీ॥శే॥ రావిపాటి వెంకటేశ్వర్లు గారు
జననం: 1-7-1933 మరణం: 29-11-2019
రిటైర్డ్ హిందీ మాస్టర్ లూథరన్ హైస్కూల్ - యడ్లపాడు

మాకు విద్యాబుద్ధులు నేర్పించి, సమాజంలో సంస్కారవంతులుగా తీర్చిదిద్ది, ఉపాధ్యాయునిగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి, ఐక్యఉపాధ్యాయ సంఘం విస్తృతికి అవిరళ కృషి సల్పిన మీరు భౌతికంగా దూరమైనా ఎప్పటికీ మాకు ఆదర్శప్రాయులే.... అశ్రునయనాలతో అరుణాంజలి ఘటిస్తూ....

భార్య: రావిపాటి అచ్చమ్మ

కుమారులు - కోడళ్ళు
రావిపాటి అజయ్ కుమార్ - అరుణ
రావిపాటి విజయనారాయణరావు - మాధవి

మనుమలు - మనుమరాళ్ళు
రావిపాటి చైతన్య - మన్విత
రావిపాటి కోటేశ్వరరావు - లావణ్య
రావిపాటి మనోజ్ - జాహ్నవి
రావిపాటి ధీరజ్

మునిమనుమడు: రావిపాటి అవ్యాన్‌రామ్
ముని మనుమరాలు: రావిపాటి అప్పి

లింగారావుపాలెం,
యడ్లపాడు మండలం

వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఓవరాల్ ఛాంప్ శివాజీ వర్సిటీ

రన్నర్స్‌గా విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ - తృతీయ స్థానంలో యూనివర్సిటీ ఆఫ్ కాలికట్

7లో

ఓవరాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీని అందుకుంటున్న శివాజీ యూనివర్సిటీ

కంది పొలాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ సహాయ సంచాలకులు వి.హనుమంతురావు, ఏవో

కందిలో ఆకుచుట్టు పురుగు

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండల కేంద్రమైన బెల్లంకొండలో సాగవుతున్న కంరిపైర్లను వ్యవసాయ సంచాలకులు వి.హనుమంతరావు గురువారం పరిశీలించారు. పైరు మొగ్గ, పూత, పిందెలు దశల్లో ఉందని, అక్కడక్కడా ఆకు చుట్టు పురుగు ఆశించిందని చెప్పారు. శనగపచ్చ పురుగు 1 మరియు 2వ దశల లార్వాలు కంది పిందెలకు రంధ్రాలు వేస్తున్నట్లు గమనించామని ఎలిపారు. నివారణకు పురుగు ఉధృతినిబట్టి ఇండోక్స కార్బ్ 90-100 మిల్లీ లీటర్లు, ఇమామేక్టిన్ బెంజాయట్ 100 గ్రాములు ఎకరాకు చొప్పున లేదా క్లోరంత్రానిలిప్రోలు 60 మిల్లీలీటర్లు పిచికారీ చేయాలన్నారు. పైపాటుగా 13-0-45 ఎకరాకు కిలో వేయాలన్నారు. పైరు మొగ్గ దశలో ఉండగానే వేపనూనె 1500 పిపిఎం ఎకరాకు లీటరు చొప్పున పైపాటుగా పిచికారి చేస్తే చీడల తల్లి రెక్కల పురుగులు పంటపై వాలకుండా, గుడ్డు దశలు, లార్వా దశలు వృద్ధి చెందకుండా పైరును కాపాడుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.క్రిష్ణయ్య, సిబ్బంది శ్యాంప్రకాష్, రైతులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం

(మొదటి పేజీ తరువాయి)

మహనీయుని ఆశయాల స్ఫూర్తితో నేటి సమాజంలో యువత ముందుకు వెళ్లాలన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ 150 ఏళ్ల క్రితం సామాజిక, మహిళా చైతన్యం, విద్య కోసం పూలే విశేషమైన కృషి చేశారన్నారు. బీసీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు అమలుకు కులగణన జరగాలని, దేశంలో 1931లో మాత్రమే కుల గణన జరిగిందని, కులగణన జరిగితే జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు అమలవుతాయని అన్నారు. బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల కోసం కేంద్రప్రభుత్వం చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పథకాలు అమలు చేయాలన్నారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సామాజిక సంఘ సంస్కర్తగా, మహిళలకు విద్యా అవకాశాలు, వెనుకబడిన వర్గాలను ముందుకు నడిపించిన మహనుభావుడు మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ పూలే కృషి ఫలితంగా నేడు తమలాంటి మహిళలు విద్యావంతులై, ఉన్నత పదవులు అధిరోహించటం సాధ్యమవుతోందని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయరు సజీలా తదితరులు పాల్గొన్నారు.

ఆటకట్టించేందుకు తనిఖీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలోకి మద్యం అక్రమ రవాణాకు వీల్లేకుండా, పరిమితికి మించి నగదు రవాణా కార్యకలాపాలు జరగకుండా నివారించడంతో పాటు రాత్రి వేళల్లో అనవసరంగా తిరిగే జులాయిల ఆటకట్టించాలని పోలీసు అధికారులు ఎస్పీ ఆదేశించారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా బుధవారం రాత్రి ఆకస్మికంగా వాహన తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌ను పోలీసులు నిర్వహించారు.

ప్రతి మూణ్ణెల్లకోసారి ఓటు నమోదుకు అవకాశం

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, ప్రక్కన తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం భారత ఎన్నికల సంఘం కల్పించిందని తెనాలి సబ్ కలెక్టర్ వి.సంజయ్ సిన్హా అన్నారు. స్థానిక నాజరుపేట వివేక మహిళ కళాశాలలో గురువారం ఏర్పాటుచేసిన ఓటర్ నమోదు అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేయించుకోవాలని, మంచి ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంతో దేశ ప్రగతికి బాటలు వేసుకోవాలని చెప్పారు. ఏ రంగంలోనైనా అభివృద్ధి ఫలాలు అందించగలిగే శక్తి ప్రజా నాయకులకు మాత్రమే ఉందని, అలాంటి నాయకులను ఎన్నుకునే సత్తా ఓటరుకు మాత్రమే ఉందని తహసిల్దార్ కేవీ గోపాలకృష్ణ అన్నారు. ఓటరుగా నమోదు ప్రక్రియ కొనసాగేలా విస్తత ప్రచారం చేస్తామన్నారు. కార్యక్రమంలో వివేక విద్యాసంస్థల డైరెక్టర్ ఆర్ వీరణరాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు

స్థానిక పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తహశీల్దార్ శంకర్‌బాబు హాజరై మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని, తద్వారా మంచి భవిష్యత్తును పొందవచ్చని చెప్పారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులని, వీరి చేతిలోనే దేశం భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ షేక్ కరీముల్లా, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.ప్రతాప్ కుమార్, పీడీ పాతూరి శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు అర్హులని నరసరావుపేట డిప్యూటీ తహశీల్దార్ వెంకటరెడ్డి అన్నారు. నరసరావుపేట మండలం కేసానుపల్లిలోని ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం ఓటు హక్కు నమోదుపై అవగాహనా సదస్సు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆధార్ కార్డు, 10వ తరగతి ధ్రుపత్రాలలతో ఓటర్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కళాశాల ఛైర్మన్ మీరావలి, మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కరీం మోహిద్దీన్ మాట్లాడుతూ ఓటు హక్కు నమోదు చేసుకోవడం ఎంత ముఖ్యమో ఎన్నికల సమయంలో ఆ ఓటు హక్కు ద్వారా సమర్థులను ఎన్నుకోవడం అంతే ముఖ్యమన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ పిఒహెచ్ గంగాధరరావు, వీఆర్వో రత్నకుమారి, ఎలక్షన్ కమిషన్ సీనియర్ అసిస్టెంట్ హనుమంతరావు పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గవర్నమెంట్ ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో ట్రాఫిక్ సమస్యను సరిదిద్దుటకు గాను యాక్షన్ ప్లాన్‌ను రూపొందించాలని అధికారులను గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ కోరారు. గురువారం ఆయన జిజిహెచ్‌ను సందర్శించారు. ఆస్పత్రిలో కమర్షియల్ క్యాంటీన్ పునరుద్ధరణకు ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. 100 పడకల ట్రౌమ కేర్ ఐసియు ఏర్పాటుకు ప్రదేశాన్ని పరిశీలించి ఏర్పాట్లు చేయాలన్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్‌ఎస్‌వి రమణ, ఆర్‌ఎంవో డాక్టర్ సతీష్, కార్పొరేటర్ పి.సమత పాల్గొన్నారు.

ఎవరికిపడితే వారికి ఓటీపీలు చెప్పొద్దు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఫోన్‌కు వచ్చే ఓటీపీలు ఎవరికి పడితే వారికి చెప్పొద్దని బెంగళూరు సైబర్ క్రైమ్ కౌన్సిలర్ కొత్తపల్లి ప్రదీప్ అన్నారు. సైబర్ నేరాలపై నరసరావుపేటలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు జరిగింది. కొత్తపల్లి ప్రదీప్, రూరల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ పివి. కిషోర్ మాట్లాడారు. మొబైల్ యాప్స్ ద్వారా నేరాలు ఎలా జరుగుతున్నాయి? యాప్‌ల డౌన్‌లోడ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటో చెప్పారు. అప్షన్లను పూర్తిగా చదవాలని సూచించారు. ఫేక్ కాల్స్ వచ్చినప్పుడు మన బ్యాంక్ ఖాతాలోని డబ్బు మొత్తం వారు విత్ డ్రా చేసుకునే అవకాశం ఉంటుందని, ఆధార్ కార్డు, పాన్ కార్డుని జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. ఏదైనా ఇబ్బంది ఉంటే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్ర ప్రసాద్, కళాశాల సెక్రటరీ - కరెస్పాండంట్ రాయల శ్రీనివాసరావు, కళాశాల డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సూదా సురేష్ బాబు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్ పాల్గొన్నారు.

యాప్‌లతో జాగ్రత్త

లోన్ యాప్ ద్వారా ఇబ్బందులకు గురైన వారు వెంటనే పోలీసులను తెలియజేయాలని వన్ టౌన్ సిఐ ఎంవి. చరణ్ అన్నారు. పట్టణంలోని 12వ వార్డులోని గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ ప్రస్తుతం ఆన్‌లైన్ మోసాలకు ఎక్కువ మంది యువతే గురవుతున్నారని, వీటిపై జాగ్రత్త వహించాలని సూచించారు. ఫోక్సో కేసు గురించి వివరించారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే వాటిల్లే ప్రమాదాలు, పర్యవసానాలు, చట్టపరంగా తీసుకునే చర్యలపై అవగాహన కల్పించారు. అల్లరి మూకలను అరికట్టేందుకు, నేరాలను నివారించేందుకు అవసరమైన చోట సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆకతాయిలపై ఫిర్యాదు చేయాలంటే పోలీసులకు నేరుగా వాట్సాప్ లేదా ఫోన్ కాల్ ద్వారా సంప్రదించినా తక్షణమే స్పందిస్తామన్నారు. వన్‌టౌన్ ఎస్ఐ వంశీ, పోలీసు సిబ్బంది, 12 వార్డు పరిధిలోని బాపనయ్య నగర్ వాసులు పాల్గొన్నారు.

శివారు కాలనీలకు తాగునీరు అందాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలని, శివారు కాలనీలకు వెంటనే తాగునీటి సౌకర్యం మెరుగుపర్చాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. గురువారం ఇంజినీరింగ్, ఎలక్ట్రిసిటీ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. ప్రధానంగా మంజూరు అయిన పనులను అధికారులు ఎందుకు మొదలు పెట్టటం లేదని ప్రశ్నించారు. పనులు మొదలు పెట్టని కాంట్రాక్టర్ల మీద చర్యలెందుకు తీసుకోలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటి అగ్రహారం మెయిన్ రోడ్డు పనులు ఎందుకు ముందుకు కదలటం లేదన్నారు. బ్రాడీపేటలో మిగిలిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. విస్తరించిన ప్రాంతాల్లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, శివారు ప్రాంతాలకు నీటిని అందించాలని చెప్పారు.

పత్రికా ప్రకటన

రాజీవ్ గాంధీ మెమోరియల్ హైస్కూల్ (వికలాంగుల), చల్లగుండ్ల, నకరికల్లు మండలం, పల్నాడు జిల్లా నందు ఈ దిగువ చూపబడిన పోస్టులు (ఎయిడెడ్) భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగినది. సదరు స్కూల్ కరస్పాండెంట్ వారు పత్రికా ప్రకటన 30-10-2024 తేదీన ఇవ్వడం జరిగినది.

స్కూల్ అసిస్టెంట్(మ్యాథ్స్) - 01 (OC-G)
స్కూల్ అసిస్టెంట్ (బయాలాజికల్ సైన్స్) - 01(OC-G)
తెలుగు పండిట్ - గ్రేడ్- II - 01(OC-G)
హింది పండిట్ - గ్రేడ్ - II - 01(OC-G)

అర్హులైన దరఖాస్తుదారులు **తేది.05-12-2024** వరకు ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలియజేయడమయినది. అభ్యర్థులు స్వయంగా గాని, రిజిస్టర్ పోస్టు ద్వారా గాని మరియు cse.ap.gov.in లింక్ ద్వారా కూడా, పాఠశాలకు **తేది.05-12-2024 సాయంత్రం 5.00 గంటలలోపు** అందునట్లుగా ధరఖాస్తులు పంపవలసినదిగా తెలియజేయడ మయినది. తదుపరి సమాచారం కొరకు కరస్పాండెంట్ గారి నెంబర్ : **9346267812** ని సంప్రదించగలరు.

సం/- జిల్లా విద్యాశాఖాధికారి, నరసరావుపేట, పల్నాడు జిల్లా

బాల్య వివాహాల నిర్మూలనకు పటిష్ట చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

బాల్యవివాహాలు ఒక సామాజిక దురాచారం అని, బాల్య వివాహాల నిర్మూలనకు క్షేత్రస్థాయి నుండి పకడ్బందీ ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో బాల్య వివాహాల నిర్మూలనపై నిర్వహించిన జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఐసీడీఎస్ పీడీ ఉమా దేవితో కలసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ మండల, గ్రామ, వార్డు స్థాయి నుండి జిల్లాస్థాయి వరకూ వివిధ దశలలో బాల్య వివాహాల నిర్మూలన, పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసి, జిల్లాలోని ఏ ప్రాంతంలోనూ బాల్య వివాహాలు జరగకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు గ్రామ స్థాయి వరకూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బాలికలు, మహిళల పునరావాసం కోసం పోలీస్, న్యాయ, వైద్య కౌన్సిలింగ్ తదితర అత్యవసర సేవలను అందించే వన్‌స్టాప్ సెంటర్ గురించి అవగాహన కల్పించాలన్నారు. వల్నరబుల్ కోవకు చెందిన పిల్లలను గుర్తించి ఎప్పటికప్పుడు వారిని పర్యవేక్షిస్తూ వుండాలన్నారు.

మేడికొండూరు, తెనాలి, వట్టిచెరుకూరు , కాకుమాను , గుంటూరు తూర్పు మండలాల్లో బాల్య వివాహాల కేసులు ఉత్పన్నమవుతున్నాయన్నారు. జనవరి నుండి ఇప్పటి వరకు దాదాపు 28 కేసులు నమోదు అయ్యాయన్నారు. బాల్య వివాహాలు జరగకుండా నిరోధించిన సందర్భంలో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారిని తదుపరి చదువుకునేందుకు వీలు కల్పించడం, వారు ఉత్సుకత చూపనపుడు వారికి స్కిల్ డెవలప్మెంట్‌లో చేర్పించి వృత్తి నైపుణ్యం, స్వసంపాదన చేసుకునేటట్లు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. హైస్కూల్స్, హాస్టల్‌లో వున్న విద్యార్థినిలకు బాల్య వివాహాలు, నష్టాలపై అవగాహన కల్పిస్తూ వారు బాహ్య ప్రాంతానికి వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల నెం.39 ప్రకారం బాల్య వివాహాల నిర్మూలనపై సూచించిన అంశాలను సంబంధిత శాఖల అధికారులు తప్పకుండా పాటించినట్లైతే బాల్య వివాహాల నిర్మూలన పటిష్టంగా అమలు చేసేందుకు వీలుందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాల కేసులు నమోదు అయినట్లైతే ఏ స్థాయి అధికారి వద్ద లోపం జరిగిందో పరిశీలించి ఆ సంబంధిత అధికారిపై తప్పక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించి పోలీసు యంత్రాంగం అన్ని విధాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం పిల్లలు, మహిళల రక్షణ కోసం హెల్ప్‌లైన్ నెంబర్లతో రూపొందించిన స్టిక్కర్లు, పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ జ్యోతిబసు, డిఆర్ఓ ఖాజావలి, గుంటూరు ఆర్డిఓ కే.శ్రీనివాస రావు , డియం హెచ్ డాక్టర్ విజయలక్ష్మీ , డిఇఒ రేణుక తదితరులు పాల్గొన్నారు.

హెల్ప్‌లైన్ నంబర్ల స్టిక్కర్లు విడుదల చేస్తున్న కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని వరగాని చెక్ పోస్ట్ వద్ద గురువారం గుంటూరు పర్చూరు రహదారిపై ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో ఇరువురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం వరగాని గ్రామానికి చెందిన తూమాటి శ్యాంమ్సన్(63), దేవరపల్లి జాన్ (14) ద్విచక్రవాహనం పై గుంటూరు పర్చూరు రోడ్డుపైకి మలుపు తిరుగుతుండగా, గుంటూరు వైపు నుండి చీరాలకు పత్తి విత్తనాల లోడుతో వెళ్తున్న లారీ వేగంగా ఢీకొనడంతో, ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరూ మృతి చెందారు. పెదనందిపాడు పోలీస్ స్టేషన్లో మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ప్రత్తిపాడు సిఐ అద్దంకి శ్రీనివాస రావు పర్యవేక్షణలో ఇంచార్జ్ కాకుమాను ఎస్ఐ ఏకనాథ్ దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ట్రావెల్స్ బస్సు డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - చేబ్రోలు : నల్లచెర్ల మండలంలో వీరవల్లి టోల్ ప్లాజా దగ్గర ఈనెల 24న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ కె రవీంద్ర కుమార్ మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. పోస్టుమార్టం అనంతరం మృతుని స్వగ్రామం పొన్నూరు మండలం నిడుబ్రోలులో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడు రవీంద్ర కుమార్ మీద ఆధారపడిన అతని భార్య, అమ్మ, డెఫ్ అండ్ డెమ్ సోదరుడు వున్నారు. ట్రావెల్స్ యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని మృతుని కుటుంబ సభ్యులు కోరారు.

తొమ్మిది మంది జూదరులు అరెస్టు

రూ.72 వేలు స్వాధీనం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట రూరల్ పోలీసులు గురువారం పేకాట స్థావరంపై దాడి చేసి 9 మందిని అరెస్ట్ చేశారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగంగుంట్ల గ్రామంలోని శ్రీ లక్ష్మి విజయ పార్కింగ్ రూంలో పేకాట ఆడుతున్న వారిని రూరల్ ఎస్సై కిషోర్, తమ సిబ్బందిని కలిసి దాడులు నిర్వహించారు. 9మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ 72 వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై కిషోర్ మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.

ఎనిమిది ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ట్రాక్టర్‌కు రూ.10 వేల చొప్పున జరిమాన

పజాశక్తి - కొల్లిపర

అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఎనిమిది ట్రాక్టర్లను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కోటేశ్వరావు తెలిపారు. ట్రాక్టర్లను జరిమానా నిమిత్తం తాసిల్దార్‌కు బదిలీ చేయగా ఒక్కొక్క ట్రాక్టర్‌కు రూ.పదివేల చొప్పున జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.

జామీను ఇచ్చేవాళ్లు లేక తిరిగి జైలుకు

ప్రజాశక్తి- రెంటచింతల

సోషల్ మీడియాలో అనుచిత పోస్టులను పెట్టిన వ్యక్తిని జామీను ఇచ్చేందుకు ఎవరూ రాకపోవడంతో తిరగి మళ్లీ జైలుకు తరలించారు. ఎస్ఐ సిహెచ్ నాగార్జున తెలిపిన వివరాలు ప్రకారం ఫిరంగిపురం మండలం బేతపూడి గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ సుభాని అలియాస్ జాన్ మస్తాన్ వలి సెల్ ఫోన్ లో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ను దుర్భాషలాడుతూ పోస్టులు పెట్టాడు. ఇది గమనించిన రెంటచింతల టిడిపి నేత ఎం. సిద్దయ్య ఈ నెల 13న రెంటచింతల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు నెల్లూరు జైలుకు పంపించారు. గురువారం నెల్లూరు జైలు నుంచి రెంటచింతలకు విచారణ నిమిత్తం తీసుకొనివచ్చారు. అయితే నిందితుడుకి జామిన్ ఉండేవారు ఎవరు లేకపోవడంతో గతంలో జరిగిన కేసుల్లో కూడా నిందితునిగా ఉన్న మహబూబ్ సుభానిని తిరిగి మళ్లీ నెల్లూరు జైలుకు తరలించామని ఎస్ఐ సిహెచ్ నాగార్జునా తెలిపారు.

బహిరంగ ప్రకటన

నా కక్షిదారులైన శ్రీమతి ఘంటసాల నాగలక్ష్మి, భర్త: ఘంటసాల సోమశేఖర్, వయస్సు: సుమారు 43 సం॥రాలు, నివాసం: రామాలయం గుడి దగ్గర, గోరంట్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522 034 వారి ఆదేశానుసారం ఇవ్వబడింది. దిగువ వివరించిన షెడ్యూలు ఆస్తి దస్తావేజు గల 8075/2014, తేది: 13/10/2014 ద్వారా సంక్రమించింది. ఇందులో ఒక లింకు దస్తావేజు, జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (జిపిఎ) క్రింద దస్తావేజు గల 46/2001, తేది: 19/02/2001తో ఎస్ఆర్ఒ, గుంటూరులో రిజిష్టరైంది. ఇది వడ్డేశ్వరం బుల్లెమ్మ, భర్త: వి.హనుమయ్యచే రవితేజ హౌసింగ్ & కన్‌స్ట్రక్షన్స్ ప్రయివేట్ లిమిటెడ్, దాని మేనేజింగ్ డైరెక్టర్, జల్లేపల్లి రామకోటేశ్వరరావు, తండ్రి: జె.ఆంజనేయులు పేరిట దఖలు పర్చబడింది. సదరు జిపిఎ దస్తావేజు పోయింది. నా కక్షిదారుడు గోరంట్లలోని జిరాక్స్ షాపు నుంచి ఇంటికి వెళ్తుండగా పోయినది. సదరు దస్తావేజు 46/2001 నెం. తో యున్నది. అందువల్ల ఎవ్వరికైనా ఈ దస్తావేజు దొరికినచో క్రింద వివరించిన ఫోన్ నెంబరు ద్వారా దయతో నన్ను సంప్రదించగలరు. దస్తావేజు వాపసు చేసినవారికి తగిన బహుమతి ఇవ్వబడును. మరియు పైన వివరించిన లింక్ దస్తావేజు వ్యవహారంతో ఎవ్వరికైనా ఎలాంటి అభ్యంతరాలు, క్లెయిమ్, ఆసక్తి, వివాదంలు ఉన్నచో వారు తమకు గల అభ్యంతరములు/ క్లెయిమ్‌లు/ వివాదం వివరాలు/ ధృవపత్రాలను జతపర్చగల తమ అభ్యంతర దస్తావేజుని ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి గల వారం (7) రోజులలోగా క్రింది సంతకదారునికి దాఖలు చేయవలెను. అటుల చేయనిచో పై వివరించిన లింకు దస్తావేజు సర్టిఫైడ్ ప్రతితో తదుపరి వ్యవహారాన్ని పూర్తి చేయును. దిగువ షెడ్యూలు ఆస్తిని సంబంధించి ఏవిధమైన మూడవ పార్టీ క్లెయిమ్‌లు / అభ్యంతరములు / వివాదాలు లేనట్లుగా భావించి వ్యవహారం పూర్తి చేయును. మరియు ఆతర్వాత చేరిన క్లెయిమ్‌లు / అభ్యంతరాలు / వివాదాలు పరిగణించబడవు.

ఆస్తి షెడ్యూలు: ఆస్తి ఉన్నచోట్లు : గుంటూరు జిల్లా, గుంటూరు ఉప-జిల్లా, గోరంట్ల గ్రామ పంచాయతీ, గోరంట్ల గ్రామం, ప్లాట్ నెం.672, సర్వే నెం.476 & 477లోని విస్తీర్ణం 200 చ. గజాల ఖాళీ స్థలం **దీని హద్దులు: తూర్పు:** 33.4 అ.ల రోడ్; **దక్షిణం:** ప్లాట్ నెం. 673, బూదలరామారావు గారి స్థలం; **పడమర:** ప్లాట్ నెం. 665, షేక్ ఆదం షఫీ గారి స్థలం; **ఉత్తరం:** ప్లాట్ నెం. 671, గంగపట్ల ఛిట్టిబాబు స్థలం.

సం/- కె.ఎల్.గణేశ్ రాఘవేంద్ర, న్యాయవాది, ఆం.ప్ర. హైకోర్టు (25089), డో.నెం: 4-5-62, సాయిబాబారోడ్, చంద్రమౌళినగర్, గుంటూరు-522007, ఆం.ప్ర. సెల్: 9154825820, 9110341732

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు నందు
హెచ్.ఎం.ఓ.పి. నెం. 251/2024

బిట్వీన్ :
పమ్మి హరీష్ ..... పిటీషనర్
వర్సెస్
పమ్మి సింధూర @ జంపాని సింధూర ...రెస్పాండెంట్
To,
పమ్మి సింధూర @ జంపాని సింధూర భర్త : పమ్మి హరీష్, తండ్రి : సాంబశివరావు, నివాసం : డోర్ నెం. 24-175, గాంధీపేట, చిలకలూరిపేట పట్టణం, పల్నాడుజిల్లా.

పై నెంబరు పిటీషనులోని పిటీషనరు మీ వద్ద నుండి విడాకులు కోరుతూ పిటీషన్ దాఖలు చేసి మీకు నోటీసులు శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం పంపించినప్పటికీ మీరు పై పిటీషన్‌లోని నోటీసులు తీసుకోనందున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు నోటీసులు పంపమని ఉత్తర్వులు జారీ చేసినందున ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఇవ్వటమైనది. పై తెలిపిన పిటీషన్ మీ హాజరు నిమిత్తం ది. 31-12-2024వ తేదీన వాయిదా అయివున్నది. ఆ రోజు మీరు స్వయంగా గానీ, లేక మీ వకీలు ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ అక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 31-12-2024

ఇట్లు
జి.వి.సుబ్బారావు,
కె.సాంబశివరావు,
ఎ.శ్యామ్‌సుందర్
న్యాయవాదులు, నరసరావుపేట.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి, కోర్టులో
A.S.No : 02/2018

రేగుల అశోక్ ....అప్పిలెంటు
Vs
బండారు రాఘవమ్మ వగైరాలు ..... రెస్పాండెంట్లు
To
R9). తరిగొప్పుల మధుసూదనరావు
S/o సాంబశివరావు, గుంటూరు (మండలం)
గుంటూరు (జిల్లా)

NOTICE

పై అప్పిలెంటు అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారు O.S.No : 128/2016 దావా పై ఇచ్చిన తీర్పుపై దాఖలు చేసిన పై నెంబరు అప్పీలు లో మీ నోటీసు నిమిత్తం వాయిదా26-12-2024వ తేదికి వాయిదా వేయబడినది. కావున నీవు పై తేదిన పై కోర్టు ఎదుట ఉదయం 10.30 ని.లకు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీఅభ్యంతరములు తెలుపుకొన గలరు. లేనిచో మీ పరోక్షమందు తీర్మానం కాగలదు.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

ఇట్లు
వెలగపూడి సుబ్రహ్మణ్యం, B.A.B.L,.
అప్పిలెంట్ తరపు న్యాయవాది, అద్దంకి

NOTICE
IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE :: GUNTUR
O.S. NO. 1633/2022

Between:
Putti Venkateswara Rao ..... Plaintiff
Vs
Y.Atchamamba ..... Defendent
To,
Y.Atchamamba, W/o Kanakaraju, R/o Plot No. 203, Reddy Apartment, 5th Line, Mallikarjuna Peta, Guntur.

అను వారికి పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టువారి ద్వారాను అనేకసార్లు నోటీసులు పంపించినను మీకు ముట్టనందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టువారు ది. 11-12-2024కి వాయిదా వేసినారు. కావున వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ, లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొన గలరు. లేనిచో శ్రీ కోర్టువారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 11-12-2024

ఆలపాటి కళ్యాణ్‌చరణ్,
వాది తరఫు అడ్వకేట్,
అరండల్‌పేట, గుంటూరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) సత్తెనపల్లి
ఐ.ఎ. 670/2020 ఓ.యస్. 378/2020

బిట్వీన్ :
మంచల నాగిరెడ్డి ....వాది
మరియు
రేపూడి గురవమ్మ .... ప్రతివాది
టు
రేపూడి గురవమ్మ భర్త : (లేటు) గంగయ్య, పెద్దకూరపాడు (ఆనంద్‌పేట) పెద్దకూరపాడు పోస్టు, మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు గల దావా నందు వాది ఎన్నిసార్లు కోర్టువారి ద్వారా సమన్లు, మరియు నోటీసులు జారీ చేసినను, ప్రతివాది సదరు దావా సమన్లు, మరియు ఐ.ఎ.నోటీసులు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున, సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్), సత్తెనపల్లి జడ్జి కోర్టు వారు ఐ.ఎ. నెం. 1601/2023, ఓ.యస్. 378/2020 నందు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. వాయిదాతేది: 29-11-2024, పై దావాలో మీకు ఎటువంటి ఆక్షేపణలు వున్న యెడల ది. 29-11-2024 ఉదయం 10-30 గం.లకు మీరు గాని, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనిచో పై దావాలో మీ పరోక్షమున తీర్మానం జరుగు నని తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)
వాయిదాతేది : 29-11-2024

ఇట్లు
సందెపోగు బాబురావు,
కె.విజయబాబు,
అడ్వకేట్స్, సత్తెనపల్లి.

గౌరవనీయ ప్రిన్సిపాల్ సివిల్‌జడ్జి కోర్టు సీనియర్ డివిజన్, నరసరావుపేట.
E.A. 44/2022 in E.P. 62/2019 in OS 1/2000

బిట్వీన్ :
శ్రీ రామినేని కోటమ్మ (మరణం) మరియు ఇతరులు
.... పిటీషనర్లు / డిహెచ్ఆర్స్
మరియు
వడ్లమూడి రామయ్య (మరణం) మరియు ఇతరులు
.... ప్రతివాదులు / జెడిఆర్స్
R2 : వడ్లమూడి వెంకట సుబ్బమ్మ, భర్త : రామయ్య, డోర్ నెం. 1-15-1/2, బరంపేట, నరసరావుపేట.
R3 : వడ్లమూడి నాగేశ్వరరావు, తండ్రి : రామయ్య, డోర్ నెం. 1-15-1/2, బరంపేట, నరసరావుపేట.

సదరు పై నెంబరు పిటీషనర్లు మీ పైన E.A. 44/2022 నెంబరు పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో సదరు కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఇప్పటికే మీకు చాలాసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. సదరు పిటీషన్‌లో ఈ పేపరు నోటీసు ద్వారా పై కోర్టువారి ఎదుట ది. 30-12-2024వ తేదీన 10-30 గం.లకు మీరు హాజరు కాబడి మీకు గల ఆక్షేపణలు తెలుపుకో వలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదాతేది :30-12-2024

యస్.జి.యస్.పి. నాగేశ్వరరావు,
అడ్వకేట్, నరసరావుపేట.
సెల్ నెం : 9441081262

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా పొన్నూరు మండలం నిడుబ్రోలు గ్రామానికి చెందిన షేక్ మాబు గారి కుమారుడు షేక్ అమీర్ జానీ తెలిపిన వివరాలు ప్రకారం, నేను వడ్డి ముక్కల పంచాయతీలోని వడ్రాణం సీత రామయ్య గారి నుండి క్రయం పొందిన చ.గ. 48 నివేశ స్థలము దస్తావేజు నెంబరు 1395/2002 రు లో రేకులు ఇల్లు నిర్మించుకొని, సర్వహక్కులతో అనుభవిస్తు న్నాను. సదరు ఒరిజినల్ విక్రయ దస్తావేజు నేను నిడుబ్రోలులోని నాఇంటి నుండి తీసుకొని బయలు దేరి, పొన్నూరు ఐలాండ్ సెంటర్ లోని ఫోటో స్టార్ట్ సెంటర్ లో జిరాక్స్ తీయించుకొని, నా ఇంటికి తిరిగి వచ్చి చూసుకొనగా, నా వద్ద దస్తావేజులతో ఉన్న కవరు జారిపోయినది. దారిలో వ్యక్తులను అడిగినా, మరియు చుట్టుప్రక్కల వెతికినా దొరకలేదు. సదరు ఒరిజినల్ దస్తావేజులు వున్న కవరు ఎవరికైనా దొరికిన యెడల, వాటిని ఎలాంటి అన్యాక్రాంతము చేసినను అవి చెల్లవు అని తెలియజేస్తున్నాను. సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తెలుపగలరు.

ఇట్లు
షేక్ అమీర్ జానీ, తండ్రి మాబు.
ఫోన్ నెంబర్:9948333073.

IN THE COURT OF HONORABLE ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION):: TENALI
IP: 19/2024

Between:
Kollipara Manikanta ...... petitioner
V/S
Tunuguntla Mahendra Manoj and others ..... Respondents
To,
R1: Tunuguntla Mahendra Manoj s/o Dhanush, D.no.2-1-27, Muniswamy Naidu street, Gandhi chowk, TENALI
R 2: Kollipara HarinathBabu s/o Apparao,D.no.7-16-20, Nallam vari Street, TENALI
R7: Boppana Vijay Kumar s/o samba sivarao, D.no.2-14-24, vikramarka street,Nandulpeta, TENALI
R9: Agarwal Venkata nagamani Bai , w/o Vasantha Lal,D.no.15-12-24A, Salt bazar, market area, Tenali
R13: Cheedella Dhakshina murty s/o Subbarao,D.no.14-13-2/A, Morris peta, Tenali
R16: Vutukuri prasadarao s/o Bapiseety,D.no.16-7-5, veera Raghavaiah street, Sharaf bazar, Tenali
R18: Nidamanuru Srinivasa rao s/o Anjaneyulu,D.no.7-11-93/5, Isukupalli village,

పై నెంబర్ ఐ.పి.లో పిటీషనర్ తనను ఇన్ సాల్వెంట్ గా డిక్లేర్ చేయమని మీపై సదరు కోర్టులో ఇన్ సాల్వెంట్ పిటీషన్ దాఖలు చేసి ఉన్నందున మీ హాజరు నిమిత్తం ది.20-12-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు.సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ,మీతరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనవలెను.లేనిఎడల సదరు పిటిషన్ ను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా:20-12-2024

నరిశేటివేణుగోపాలరావు
పిటీషనర్ తరుపు న్యాయవాది,
తెనాలి/సత్తెనపల్లి
సెల్:9133813357

జూనియర్ సివిల్ జడ్జిగా సత్తెనపల్లి యువతి

ప్రజాశక్తి సత్తెనపల్లి టౌన్

అతి పిన్న వయస్సులో.. తొలి ప్రయత్నంలోని జూనియర్ సివిల్ జడ్జిగా పట్టణానికి చెందిన షేక్ రోషన్ ఎంపికయ్యారు. పట్టణానికి చెందిన కరీముల్లా ఒక ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండుగా తల్లి సుజాత స్థానిక ప్రధాన సివిల్ జడ్జి కోర్టులో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. వీరి కుమార్తె రోషన్ 1 నుండి 5 వరకు నెల్లూరులో, 6 నుండి 10 వ తరగతి వరకు సత్తెనపల్లిలోని స్థానిక ప్రగతి పాఠశాలలో చదివారు. ఇంటర్ గుంటూరులో అభ్యశించిగా క్లాట్లో ర్యాంక్ సాధించటంతో విశాఖపట్నంలోని దామోదర సంజీవయ్య జాతీయ కళాశాలలో న్యాయ విద్యను అభ్యశించారు. 2024లో జూనియర్ సివిల్ జడ్జి పరీక్షల నోటిఫికేషన్ విడుదల కావటంతో ఆ పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించటంతో న్యాయమూర్తిగా ఎంపికయ్యారు. ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ కార్యదర్శిగా ఏపీఆర్జేసి పూర్వ విద్యార్థి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

స్థానిక ఏపీఆర్ జూనియర్ కళాశాల 1980-82 బ్యాచ్‌కు చెందిన విద్యార్థి డాక్టర్ ఏవీఎస్ రమేశ్ చంద్రకు ఇండియన్ ఫారిన్ సర్వీస్‌లో కేంద్ర ప్రభుత్వ కార్యదర్శిగా ప్రమోషన్ లభించింది. ఇప్పటికే ఆయన భారత రాయబారిగా తుర్కియే, ఉగాండా వంటి 10 దేశాల్లో సేవలందించారు. ఏపీ, తెలంగాణకు నోడల్ అధికారిగా విదేశీ వ్యవహారాలను కూడా ఏవీఎస్ చూశారు. రమేష్ చంద్ర ఏపీ అగ్రికల్చర్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి, పలు డిగ్రీల్లో గోల్డ్ మెడల్స్ సాధించారు. కేంద్ర ప్రభుత్వ కార్యదర్శిగా ఆయన నియామకంపై స్థానిక ఏపీఆర్జేసి ప్రిన్సిపాల్ సరోజిని, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

కేసానుపల్లిలో సిజిజిబి బ్రాంచ్ ప్రారంభం

ప్రజాశక్తి -దాచేపల్లి

మండలంలోని కేసానుపల్లిలో ప్రభుత్వ రంగ సంస్థ చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు శాఖను బ్యాంకు చైర్మన్ ప్రమోద్ కుమార్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. అత్యాధునిక టెక్నాలజీతో గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు చెప్పారు. బ్యాంకు సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ నిఖిల పాల్గొన్నారు.

విద్యుత్తు నిర్వహణపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - పెదకూరపాడు

తాళ్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా గురువారం స్థానిక 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌ను సందర్శించారు. ఒకేషనల్ సబ్జెక్ట్ గురించి సబ్ స్టేషన్‌లోని పరికరాలైన కంట్రోల్ ప్యానెల్స్, కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు, పొటన్షియల్ ట్రాన్స్ఫార్మర్లు, ఐసోలేటర్లు, సర్క్యూట్ బ్రేకర్లు, వివిధ రకముల ఇన్సులేటర్‌ల ఫీడర్స్, బేకర్స్ గురించి, సబ్‌స్టేషన్ వల్ల ఉపయోగాలు గురించి ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్ జి.రాఘవేంద్ర సాయిదేవ్ వివరించారు. ఆపరేటర్ రియాజ్, జెఎల్‌ఎం రాజు కొన్ని కాంపోనెంట్స్ గురించి తెలిపారు. విద్యార్థులు తరగతిలో పుస్తకాలు చదవడమే కాకుండా ప్రాక్టికల్‌గా చూసి నేర్చుకోవడం ద్వారా అవగాహన పెరుగుతుందని హెచ్‌ఎం ఎ.శ్రీనివాసరెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హైమావతి, నాగబాబు, వోకేషనల్ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

కుల వివక్షత, అంటరానితనానికి వ్యతిరేకంగా, బలహీన వర్గాల, మహిళల హక్కులు, విద్యాభివృద్ధికి కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కొనియాడారు. గురువారం పూలే 134వ వర్ధంతి సందర్భంగా సత్తెనపల్లిలోని టిడిపి ప్రజా వేదికలో పూలే చిత్రపటానికి లక్ష్మీనారాయణ పూలమాల వేసి నివాళు లర్పించారు. తాలూకా సెంటర్లో వున్న విగ్రహానికి బీసీ సంఘాల నాయకులు పూలమాలలేశారు.

ప్రజాశక్తి - అమరావతి

స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పూలే చిత్రపటానికి పలు సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలేసి నివాళు లర్పించారు. జి.దేవరాజు మాస్టారు, డి.ప్రసాద్, బి.సూరిబాబు మాట్లాడారు. వెంకటేశ్వరరావు, టి.సూరిబాబు, మోహిదీన్‌వలి, సుబ్రహ్మణ్యం, నాగబాబు, రాజ్‌కుమార్, మధు, కృష్ణ, సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మాచర్ల



దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలేసి నివాళు లర్పించారు. సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసాద్ మాట్లాడారు. కె.జ్యోతి, కె.రవికుమార్, కె.రామయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అచ్చంపేట

స్థానిక పంచాయతీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సభ నిర్వహించగా బీసీ నాయకులు టి.ఆంజనేయులు మాట్లాడారు. పి.బాపిరాజు, మాజీ ఎంపీపీ బి.శ్రీనివాసరావు, న్యాయవాది ఎస్.బాబురావు కష్టమ్మ, మాజీ ఎంపీటీసీ ఎస్.సామెల్, ఏరువాక సీఈవో నరసింహారావు, పెద్దపాలెం మాజీ సర్పంచ్ నెల్లూరు వెంకటయ్య, ఎన్.హరిబాబు, జ్యోతి కిరణ్ బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -దాచేపల్లి

ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్నికి పల్నాడు బలహీన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ప్రజాశక్తి- రెంటచింతల

అణగారిన వర్గాలకు చెందిన బాల బాలికలు విద్యావంతులు కావడానికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి ప్రశంసనీయమని, ఆయన కషివలనే బడుగులు ఉన్నత స్థితికి చేరుకున్నారని కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ అధ్యక్షులు నారాయణపురం శ్రీనివాసరావు అన్నారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పూలే వర్ధంతి నిర్వహించారు. పటాన్ సర్తాజ్ బేగం, ప్రసాద్ పాల్గొన్నారు.

ఖోఖో రాష్ట్ర జట్టుకు ఒప్పిచర్ల జెడ్‌పి పాఠశాల విద్యార్థి

ప్రజాశక్తి - కారంపూడి

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో స్థానిక బ్రాహ్మనాయుడు జెడ్‌పి పాఠశాల 68వ రాష్ట్ర స్థాయి అండర్-14 బాల బాలికల ఖోఖో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో రాష్ట్ర జట్టును ఎంపిక చేయగా కారంపూడి మండలం ఒప్పిచర్ల జెడ్‌పి పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి వీరదాసు మనోహర్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన మనోహర్ జిల్లాకు ప్రథమ స్థానం రావడంలో కీలక పాత్ర పోషించినట్లు హెచ్‌ఎం విజయలలిత చెప్పారు. వచ్చేనెల మహారాష్ట్రలో జరిగే అంతర రాష్ట్ర అండర్-14 ఖోఖో జాతీయ స్థాయి బాలుర పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు మనోహర్ ప్రాతినిధ్యం వహిస్తాడని పిఇటి చిన్న రత్తయ్య తెలిపారు. పాఠశాలలో గురువారం మనోహర్ అభినందన సభ నిర్వహించగా సర్పంచ్ పుష్పలత శివరామ్, ఉపాధ్యాయులు ఆశా, దుర్గాదేవి, హనుమంతురావు, అబ్దుల్‌రఫి, అంజిరెడ్డి, నిర్మల, రామాదేవి, సునీత కిరణ్ కుమారి బలరాం, సీతా మహాలక్ష్మి, సంధ్యా, విద్యా కమిటీ చైర్మన్ రామకోటేశ్వరరావు అభినందించారు.

పంచాయతీ కార్యాలయానికి స్మార్ట్ మీటర్

ప్రజాశక్తి - అచ్చంపేట

స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద విద్యుత్ అధికారులు గురువారం స్మార్ట్ మీటర్లు బిగించారు. విద్యుత్ ఎఇ శివ కోటిరెడ్డి మాట్లాడుతూ మండలంలో గవర్నమెంట్ సర్వీసులకు ఇప్పుడున్న మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటరు ఏర్పాటు చేస్తామని, త్వరలో కమర్షియల్, గృహ సర్వీసులకు ఏర్పాటు చేస్తామని చెప్పారు. పూర్తి స్థాయిలో బిగించాక వినియోగదారులు కరెంట్ బిల్లు రీఛార్జ్ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు.

జిల్లా ఆస్పత్రులకు అనవసరంగా రిఫర్ చేస్తే చర్యలు

వైద్యులతో సమీక్షిస్తున్న జిల్లా వైద్యాధికారి రంగారావు

ప్రజాశక్తి- మాచర్ల

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి జిల్లా కేంద్రానికి రిఫర్ చేస్తున్న పేషంట్ల సంఖ్య తగ్గించేందుకు అన్ని వైద్యశాలల్లో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల జిల్లా అధికారి రంగారావు తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన ఆయన డాక్టర్లతో సమీక్షించారు. పేషంటు జిల్లా వైద్యశాలకు రిఫర్ చేయకుండా తగిన చికిత్స ఇక్కడే అందేలా అవసరమైన ఏర్పాట్లపై సమీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. వైద్య సహాయం అందించకుండా అనవసరంగా జిల్లా ఆసుపత్రులకు రిఫర్ చేసిన వైద్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్పత్రిని 100 పడకల స్థాయికి పెంచేందుకు ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే చర్చిస్తుండగా ఆస్పత్రికి గతంలో ఉన్న ప్రతిపాదనలు ఇచ్చామని తెలిపారు. కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఉదయభాను, డాక్టర్లు కెపి చారి, దినేష్, ప్రకాష్, సురేష్ పాల్గొన్నారు.

రేపు పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - కారంపూడి : వచ్చేనె పింఛన్లను ఈ శనివారమే పంపిణీ చేస్తామని ఎంపిడిఒ జి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలో 7,497 మంది లబ్ధిదార్లుఉన్నారని, ఒకటో తేదీ ఆదివారం కావడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగానే పంపిణీ చేయనున్నామని తెలిపారు.

పాఠశాలల్లో డిఇఒ తనిఖీలు

ప్రజాశక్తి - అమరావతి : పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి ఐ.చంద్రకళ అమరావతిలోని జెడ్‌పి పాఠశాల, లింగాపురం ఎంపిపి పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. 10వ తరగతి విద్యార్థుల పుస్తకాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై పలు సూచనలు చేశారు.

సోలార్ ప్లాంటు ఏర్పాటుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి- రెంటచింతల

మండలంలోని కృష్ణా నది ఒడ్డున గల సత్రశాలలోనే నాగార్జునసాగర్ టైల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు సమీపంలోని భూములను గురజాల ఆర్డీవో వి.మురళీకృష్ణ గురువారం పరిశీలించారు. పదేళ్ల నుంచి ప్రతిపాదనలకే పరిమితమైన ఈ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు గతంలో 883 సర్వేనంబర్‌లోని 100 ఎకరాలకు సంబంధించి గతంలో అందజేసిన సర్వే రిపోర్టును అధ్యయనం చేశారు. ఐదెకరాల్లో ఒక మెగావాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయనున్నారు. ఈ లెక్కన100 ఎకరాల్లో 20 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయనున్నారు. పరిశీలనలో తహశీల్దార్ నగేష్, ఆర్‌ఐ పి.రామకృష్ణ, విద్యుత్తు ప్రాజెక్టు ఈఈ సుబ్రహ్మణ్యం, నాగరాజు, ఏడీఈ రత్తయ్య, వీఆర్వోలు పాపారావు, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

మహనీయుడు జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

ప్రజాశక్తి - ఏఎన్‌యు

మహాత్మా జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి సందర్భగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం సమన్వయకర్త ఆచార్య యం. త్రిమూర్తి రావు అధ్యక్షత వహించారు. ఉపకులపతి ఆచార్య కె. గంగాధరరావు మాట్లాడుతూ జ్యోతిరావు పులే (1827–1890) మహారాష్ట్రకు చెందిన ఒక సామాజిక సంస్కర్త, రచయిత, విద్యావేత్త అని జ్యోతిరావు పూలే కులవ్యవస్థను, జాతి వివక్షతను, స్త్రీ అణచివేతను వ్యతిరేకించి సమాజంలో సమానత్వం కోసం కృషిచేశారని పేర్కొన్నారు. భారతదేశంలో పులే దంపతులు మహిళా విద్యకు మార్గదర్శకులు అని కొనియాడారు. రెక్టార్ ఆచార్య కె. రత్నషీలామణి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడుతూ పూలే రచనల ద్వారా సామాజిక చైతన్యాన్ని కలిగించారని తెలిపారు. "గులామ్ గిరి" అనే పుస్తకం కుల వ్యవస్థలోని అన్యాయాలను ప్రదర్శిస్తుందని తెలిపారు. సైన్సు కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె. వీరయ్య, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం. సురేష్ కుమార్, స్పోర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి. జాన్సన్, ఫార్మశి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఏ. ప్రమీలా రాణి లు మాట్లాడుతూ జ్యోతిరావు పులే సమానత్వం, విద్య, సమాజ శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేశారని, ఆయనను సామాజిక న్యాయానికి మార్గదర్శిగా గుర్తిస్తారని, వారి త్యాగాలు మరవలేమని తెలిపారు. పలువురు ఘనంగానివాళులర్పించారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు

సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి సందర్భంగా పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో పూలే చిత్ర పటానికి విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు, దేవరకొండ శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం సభ్యులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, కొత్త వెంకటశివరావు, పి భువనేశ్వరి, మర్రి లక్ష్మి, కుట్టు శిక్షణ మహిళలు పాల్గొన్నారు.

పెదనందిపాడు, శాఖా గ్రంధాలయంలో పూలే చిత్రపటానికి గేరా రామోహనరావు, గ్రంధాలయ నిర్వహకురాలు పి సుభాషిని ప్రసంగించారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేసి, సమసమాజ స్థాపనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు గారపాటి రమేష్, మేడిద రవి, ఆనందరావు, మంజుల ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి : అంటరానితనానికి, కుల వ్యవస్థ నిర్మూలనకు, మహిళాభ్యుదయానికి, అణగారిన వర్గాల విద్యావ్యాప్తికి కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే అని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కొనియాడారు. మహాత్మా పూలే వర్ధంతి సందర్భంగా మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో పలువురు బీసీ నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, కార్యదర్శి కే శివరాం బాబాజీ, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయం లో జ్యోతిరావుపూలే చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్ధసారథి , తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు, మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, గుంటూరు పార్లమెంటరీ పద్మశాలి సాధికార సమితి సభ్యులు జొన్నాదుల బాలకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి వైసీపీ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ మహిళలకు సమాన హక్కులు కావాలని పోరాటం చేసిన మహెూన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డి వేమారెడ్డి, ఆకురాతి రాజేష్,ఫిరోజ్, మల్లవరపు సుధారాణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి సభ యానాది కాలనీ స్కూల్ సెంటర్‌లోనిబహుజన మహాసభ ఆఫీసులో గురువారం నిర్వహించారు. పూలేచిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళి అర్పించారు. సభకు రాష్ట్ర రజక జనసేవ సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సీనియర్ బహుజన్ నాయకులు హైకోర్టు న్యాయవాది వై.కోటేశ్వరరావు, బహుజన మహాసభ సెంట్రల్ కమిటీ కార్యదర్శి జి ఆర్ భగత్ సింగ్ , నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు పివి రమణయ్య, ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి, గుంటూరు జిల్లా రజక జన సేవా సంఘం నాయకులు వట్టికూటి సాంబయ్య, బీపీ మండల్ వ్యవస్థాపక అధ్యక్షులు తోట కోటేశ్వరావు, సాదం

సత్యనారాయణ, తదితరులుపాల్గొన్నారు.

గుంటూరు వైసిపి కార్యాలయంలో...

వైసిపి కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు నివాళి అర్పించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, గుంటూరు పల్నాడు జిల్లాలో పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి నియోజకవర్గాల సమన్వయకర్తలు నూరి ఫాతిమా, వనమా బాల వజ్ర బాబు(డైమండ్ బాబు), బాలసాని కిరణ్ కుమార్, నిమ్మకాయల రాజ్ నారాయణ, లాల్‌పురం రాము, మండేపూడి పురుషోత్తం, బత్తుల దేవానంద్, బంధా రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : సమాజంలో ఉన్న దురాచారాలకు వ్యతిరేకంగా పనిచేసి, సంస్కరణ ఉద్యమాలకు ఊపిరిలోదిన జ్యోతిరావు పూలే చూపిన బాట నేటి యువత ఆ ఆలవరించుకోవాలని సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకర్ రావు చెప్పారు. జ్యోతిరావు పూలే వర్ధంతి గురువారం సాయంత్రం తాడేపల్లి మేక అమరా రెడ్డి భవన్లో నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూరగా వెంకటేశ్వర్లు, దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, కొట్టే కరుణాకర్ రావు, కట్ట మేరీ, గంజి శ్రీనివాసరావు, ఫిరోజ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

భారతదేశంలోని అసమానతులను రూపుమాపటానికి, విద్యావ్యాప్తి కోసం కృషిచేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ అన్నారు. గురువారం అరండల్‌పేటలోని బీమ్ భారత్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సభ కార్యక్రమం జరిగింది. రావినూతల కమల కుమారి అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమంలో పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ శూద్రులు, అతిశూద్రుల హక్కుల కోసం, స్త్రీల విద్య వ్యాప్తి కోసం, వ్యవసాయం, కార్మికులు హక్కుల కోసం సత్యశోధక్ సంఘాన్ని ఏర్పాటు చేసి దానిద్వారా ప్రజలను చైతన్యవంతం చేసి, బ్రిటిష్ పాలకులకు తన ఉద్యమం ద్వారా సిఫారసులు పంపాడన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీల హక్కుల కోసం చివరిశ్వాస వరకూ పోరాడిన పూలేని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తొలుత ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు చాట్ల డేనిస్‌రాయ్, సాదు మాల్యాద్రి, కైలా జయసుధ. పాటిబండ్ల కోటేశ్వరరావు, సిఖ సురేష్, నల్లపు నీలాంబరం తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ఎసిసి కార్మికులకు సంపూర్ణ మద్దతు

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి–తాడేపల్లి

తాడేపల్లి ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి పిడిఎఫ్ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణ్ రావు తెలిపారు. గురువారం కార్మికులు చేస్తున్న దీక్ష శిబిరం వద్దకు వచ్చి న్యాయమైన ఈ పోరాటం గెలవాలని ఆకాంక్షించారు. సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు సంబంధించిన కేస్ పొజిషన్ తెలుసు కోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా నారా లోకేష్ ఎన్నికలకు ముందు ఈ ప్రాంతంలో ప్రచారం నిర్వహించిన సమయంలో సిమెంట్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. మంత్రి లోకేష్ బాబు అపాయింట్మెంట్ తీసుకుని కార్మికులతో పాటు ఆయనను కలిసి సమస్యను పూర్తిగా వివరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి, కార్మిక శాఖ కార్యదర్శి వాణి ప్రసాదలను కలసి వినతి పత్రాలు అందజేద్దామని కార్మికులకు తెలిపారు. 30 ఏళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ పోరాటం ఎన్నో అనుభవాలను కార్మిక కుటుంబాలకు మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ ప్రారంభంలో 330 మంది కార్మికులు పనిచే సి, దేదీప్యమానంగా ఒక వెలుగు వెలిగిన ఈ ప్రాంతం నేడు శూన్యత సంతరించుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. అర్ధాకలతో ఇప్పటివరకు 170 మంది కార్మికులు తమ ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయమైన సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల ఆందోళన కొనసాగించాలని పిలుపునిచ్చారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు సమస్య పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. ఇదే స్ఫూర్తితో ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని కోరారు.కార్యక్రమంలో యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, బి అంకయ్య, కె ఆదినారాయణ, యెహెూషువ, సాంబయ్య, సూర్య ప్రకాష్, సుబ్బారావు, ఎస్ కే భాష, ఆసిఫ్, నవనీతం, దుర్గమ్మ, రమాదేవి, శారద, శారమ్మ, సామ్రాజ్యం, సిఐటి యు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, బూరగ వెంకటేశ్వర్లు, దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, జొన్న శివశంకర్ రావు, ఏ జగన్, ఎల్ సత్యం, రామారావు, ఈ నరసింహారావు, ఎన్ దుర్గారావు పాల్గొన్నారు.

దేవకి నందన వాసుదేవ ప్రమోషన్ సందడి

ప్రజాశక్తి–తాడేపల్లి

గల్లా అశోక్ తొలి చిత్రం దేవకి నందన వాసు దేవ సినిమా ప్రమోషన్‌కు గుంటూరు నుంచి విజయవాడలో జరుతున్న నేపథ్యంలో తాడేపల్లి మణిపాల్ వద్ద టీడీపీ నేతలు కొమ్మారెడ్డి కిరణ్ ఆద్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను పూల మాలలతో, బోకేలతో సత్కారం చేశారు. తన తొలి చిత్రం విజయవంతం కావాలని కాంక్షిస్తూ ఆయనకు మరిన్ని విజయాలు అందాలని వారు ఆకాంక్షను వ్యక్తం చేశారు. పలువురు నేతలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిశారు. వారు చూపిన అభిమానంకు ఆయన కతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, గల్లా అభిమాని కొమ్మారెడ్డి కిరణ్ మాట్లాడుతు గల్లా, ఘటమనేని వారసుడు చిత్రం విజయవంతం చెయ్యాలి కోరారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, గల్లా ఘట్టమనేని అభిమానులు పాల్గొన్నారు.

సిపిఎం కార్యాలయంలో పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి–గుంటూరు

జ్యోతిరావ్‌పూలే తన జీవితాంతం పేదలు, మహిళల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారని, ఆయన ఆశయాలను, లక్ష్యాలను విస్తృతంగా ప్రచారం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. గురువారం బ్రాడీపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో జ్యోతిరావ్ పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ పూలే అనాటి మహిళల స్థితిగతులను అధ్యయనం చేసి, వారికి విద్యను అందించడానికి ప్రత్యేకంగా మహిళా విద్యాలయాలు ఏర్పాటు చేసి, చదువు కోవడానికి ప్రోత్సహించారన్నారు. మహిళలపై అత్యాచారాలకు వ్యతిరేకంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. సమాజంలో సనాతన ధర్మాల పేరుతో శూద్రులను నాటి అగ్రవర్ణాలు అత్యంత హీనంగా అణచివేస్తుంటే వాటికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టారన్నారు. మతం అనేది మానవ కల్పితమేనని, అది అతిక్రూరమైనదని పూలే వక్కాణించారన్నారు. నాటి సమాజం విద్యాపన్ను పేరుతో పేదలను విద్యకు దూరం చేయటానికి వ్యతిరేకంగా ఉద్యమించాడన్నారు. నిర్భంధ ఉచిత విద్య కావాలని పూలే ఆనాడే

పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

చెప్పారన్నారు. జనభా ప్రాతిపదికన ఉద్యోగాలు కల్పించాలని, వ్యవసాయ ఉత్పత్తులు పెరగడానికి నూతన యంత్రాలను వినియోగించాలని, స్వేద్యపు నీటి కోసం ఆనకట్ట, చెరువులు త్రవ్వకాలు చేపట్టాలని ప్రతిపాదించారన్నారు. కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, ఎన్.భావన్నారాయణ, నగర కార్యదర్శి కె.నళీనికాంత్, నాయకలు ఎమ్.కిరణ్, వై.కష్ణకాంత్, కె.నాగేశ్వరరావు, నికల్సన్, ఖాశింషహీద్ తదితరలు పాల్గొన్నారు.

రేపు మాచర్ల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం 30వ తేదీ శనివారం పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహిస్తామని ఛైర్మన్ పోలూరి నరసింహారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 21 అంశాలపై చర్చ ఉంటుందని, కౌన్సిలర్లు, ఎక్స్ ఆఫీషియో మెంబర్, కో-ఆప్షన్ మెంబర్లు తప్పనిసరిగా హాజరుకావాని, అధికారులు అందుబాటులో ఉండాలని కోరారు.

అంతర పంటలతో తెగుళ్ల నియంత్రణ

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని ఛెంఫీస్‌ఖాన్‌పేటలో ప్రకృతి వ్యవసాయ విధానంలో రైతు జి.జ్యోతి సాగు చేసిన పత్తి పొలాలను, అంతర్ పంటలను డిపిఎం కె.అమల కుమారి గురువారం పరిశీలించారు. ఫ్రీ మాంసో డ్రై షోయింగ్ వేయడం వల్ల పంటకు తెగుళ్లు, చీడ పీడలు ఆశించలేదని చెప్పారు. పత్తిలో ప్రధానంగా ఆరు పత్తి సాళ్లకు ఒక సాలు కంది సాలు పెట్టుకోవాలని, పంటకు రక్షణ కవచం లాగా చుట్టూ మూడు వరసలు జొన్న, సజ్జ వేసుకోవాలని సూచించారు. పత్తిలో సాళ్ల మధ్యలో సజ్జ, గోరు చిక్కుడు, బెండ, మినుము, పెసర, అలసందలు రెండు రెండు వరసలు పెట్టు కోవాలన్నారు. పత్తి మొక్కకు మొక్కకు మధ్యలో ఆకు కూరలు వేయాలని, దీనివల్ల జీవ వైవిధ్యం ఏర్పడి భౌగోళిక లక్షణాలు మెరుగు పడి రసాయన ఎరువులు వేయవలసి అవసరం ఉండదని వివరించారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని తాళ్లూరు జెడ్‌పి పాఠశాల విద్యార్థులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు ఎత్తు, బరువు, తల పరిమాణంలో మార్పులు, చేతి పరిమాణంలో పెరుగుదల, శ్వాస ఎలా ఉంది, హిమోగ్లోబిన్ శాతం తదితర అంశాలపై పరీక్షలు చేశారు. డాక్టర్ ఆదిత్య, హెల్త్ సూపర్వైజర్ దిలీప్, ఎంపిహెచ్‌ఎస్ విజయ్, హెచ్‌ఎం ఎ.శ్రీనివాసరెడ్డి, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు లేనివారు సంప్రదించండి

ప్రజాశక్తి - వినుకొండ

మండలలోని వెంకుపాలెంలో మరుగుదొడ్లపై గురువారం అవగాహన కల్పించారు. మండల రిసోర్స్ కో-ఆర్డినేటర్ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ మరుగుదొడ్లు తప్పనిసరిగా వాడాలని, లేనివారు పంచాయతీ కార్యదర్శులు

లేదా మండల కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సైడు కాల్వల్లో చెత్త వేయొద్దన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనుదీప్తి, స్థానిక పాఠశాల హెచ్‌ఎం సరళ, దేవసేన, నిర్మల పాల్గొన్నారు.

అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలనూ చూద్దాం

ప్రజాశక్తి- వెల్దుర్తి

బాల్య వివాహాలు చేయరాదని, ఆడపిల్లల చదువు మధ్యలో ఆపరాదని, ఎంత వరకు చదువుకుంటే అంత వరకు చదివించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ దుర్గ అన్నారు. మండలంలోని శిరిగిరిపాడులో గురువారం అంగన్‌వాడీ టీచర్లు బేటీ బచావో, బేటీ పఢావో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. సూపర్‌వైజర్ మాట్లాడుతూ దేశంలో ప్రతి 1,000 మంది అబ్బాయిలకు 918 మంది అమ్మాయిలు మాత్రమే ఉన్నారని, ఈ తగ్గుదల అనేది లింగ వివక్షత, లింగ-పక్షపాతాన్ని చూపుతోందని చెప్పారు. ప్రతి కుటుంబం అబ్బాయితో సమానంగా అమ్మాయిలనూ చూడాలని, బాలికల విద్యతోనే సమాజాభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమణ, హైమావతి, తులసి, రాములమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

వంకాయలపాడులో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బాలల హక్కులు, గృహహింస, మహిళల భద్రత చట్టాలపై వివరించారు. మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఐసిడిఎస్ సొలస సెక్టర్ సూపర్వైజర్ జోజమ్మ, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కులపై అమరావతికి చెందిన గుడ్ షెపర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 88 తాళ్లూరు పంచాయతీ కార్యాలయంలో గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమానికి మండల ఇన్‌ఛార్జి తండు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా పంచాయతీ సెక్రెటరీ శిరీష మాట్లాడుతూ గ్రామస్థాయిలో పనిచేస్తున్న ప్రభుత్వ శాఖలోని అధికారులందరూ తమ వంతు బాధ్యత వహించి బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించి బడి ఈడు వయస్సు ఉన్న పిల్లలందరూ బడిలో ఉండాలని అన్నారు. గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీలు పటిష్టంగా పని చేయాలన్నారు. ఎఎన్‌ఎం సరస్వతి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని, పిల్లలు తక్కువ బరువుతో పుడతారని చెప్పారు.

ప్రజాశక్తి పెదకూరపాడు

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించారు. సూపర్వైజర్ మున్ని మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల సమాజాభివద్ధి కుంటుపడుతుందన్నారు. బాలికల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందన్నారు.

సంక్రాంతి నాటికి రోడ్ల గుంతలు పూడ్చాలి : ఎమ్మెల్యే

సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

ఆర్ అండ్ బి రోడ్ల మరమ్మతులు వేగవంతం చేయాలని అధికారులను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదేశించారు. ఆర్ అండ్ బి అధికారులతో సత్తెనపల్లిలోని టిడిపి ప్రజావేదికలో గురువారం సమీక్షించారు. రోడ్లపై గుంతలు పూడ్చే పనులను సంక్రాంతి నాటికి పూర్తి చేయాలన్నారు. ఆర్ అండ్ బి అతిథిగృహానికి రూ.1.42 కోట్లు, ముప్పాళ్ళ పిహెచ్‌సికి రూ.50 లక్షలు మంజూరయ్యాయని, పనులను త్వరితగతిన పూర్తి

చేయాలని చెప్పారు. నియోజకవర్గంలో ఆర్ అండ్ బి శాఖ నుంచి మంజూరైన రూ.6.65 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులనూ త్వరగా పూర్తి చేయాలన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది భరోసా కల్పిస్తుందని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లిలోని టిడిపి ప్రజా వేదికలో ఏడుగురికి రూ.7 లక్షల 67 వేల 237 సిఎం సహాయ నిధి చెక్కులను గురువారం అందజేశారు. రాజుపాలెం మండలం ఉప్పలపాడుకు చెందిన దుసరా వెంకట కోటేశ్వరరావుకు రూ.59,692, కుబాద్‌పురానికి చెందిన చింతగుంట్ల శ్రీనుకు రూ.85440, నెమలిపూరికి చెందిన దీపంగి నారాయణకు రూ.49258, సత్తెనపల్లి మండలం ఫణిదం గ్రామానికి చెందిన మన్నెకంటి వంశీకృష్ణకు రూ.1,05,343, ముప్పాళ్ళ మండలానికి చెందిన బద్దిగం రామ తులసమ్మకు రూ.1,08,600, కంభంపాటి వినీత్ కుమార్‌కు రూ.2,52,304, బద్దిగం నాగమల్లేశ్వరికి రూ.1,08,600 చెక్కులను పంపిణీ చేశారు.

స్వచ్ఛ నరసరావుపేటే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా రూపొందించడమే లక్ష్యంగా పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. పట్టణంలోని ఒకటవ వార్డులో గురువారం పర్యటించిన ఆయన పారిశుధ్య పనులను పర్యవేక్షించడంతోపాటు ఆయనా చీపరుపట్టి రోడ్లూడ్చి కాల్వలు శుభ్రం చేశారు. కాల్వల సమీపంలో పెరిగిన పిచ్చి మొక్కల్ని కట్టర్లతో తొలగించారు. దోమలు పెరిగే ప్రాంతాలన్నింటినీ ఫాగింగ్, డీ వార్మింగ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. చెత్తా చెదారం రోడ్లపై వేయొద్దని ప్రజలను కోరారు.

ఛార్జీలు, మీటర్లు ఉపసంహరించుకోకుంటే ఉద్యమం

సమావేశంలో మాట్లాడుతున్న మారుతివరప్రసాద్

ప్రజాశక్తి - వినుకొండ

స్మార్ట్ మీటర్లు బిగింపు, ట్రూ అప్ ఛార్జీల పెంపుదల నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టనంలోని శివయ్య భవన్‌లో వామపక్ష పార్టీలు ప్రజాసంఘాల సంయుక్త సమావేశంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కరెంటు చార్జీలను పెంచి, స్మార్ట్ మీటర్లు బిగించాలని ప్రయత్నం చేసినప్పుడు టిడిపి వ్యతిరేకించిందని, తాము అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లను తీసేయడంతోపాటు ఛార్జీలనూ పెంచబోమని నాడు చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు ట్రూ అప్ చార్జీలు రూ.18 వేల కోట్లు పెంచడం దారుణమన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రజల్ని మోసం చేయడమేనన్నారు. గత వైసిపి ప్రభుత్వం గౌతమ్ అదాని కంపెనీల నుండి సోలార్ ఎనర్జీని ఒక యూనిట్ రు.2.49కు కొనుగోలు చేసిందని ఆనాడు సోలార్ ఎనర్జీని గుజరాత్ ప్రభుత్వం ఒక యూనిట్ రూ.1.99కు కొనుగోలు చేసిందని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కువ రేటుకు కొనుగోలు చేసినందున ఆనాడు గౌతమ్ అదానీ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు రూ.1750 కోట్ల లంచాలు ముట్టినట్లు అమెరికాలో కేసు నమోదైందని అన్నారు. కేంద్రం వెంటనే అదాని, జగన్‌లపై సోలార్ ఎనర్జీ ఒప్పందాలపై సిబిఐ, ఈడి దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ చార్జీలు పెంచి స్మార్ట్ మీటర్లు బిగించాలని ప్రయత్నిస్తే అన్ని వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలతో పోరాడతామన్నారు. సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి యు.రాము, నాయకులు బి.చిన్న, పి.వెంకటేశ్వర్లు, ఎ.పవన్ కుమార్, ఎమ్మార్పీపీస్ నాయకులు ఆర్.ప్రసన్నకుమార్, ప్రజా సంఘాల నాయకులు ఆర్కే నాయుడు, సిపిఎం నాయకులు మునివెంకటేశ్వర్లు, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు ఫిరోజ్ పాల్గొన్నారు.

పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శిగా చంద్రయ్య

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ మాచర్ల శాఖ ప్రధాన కార్యదర్శిగా విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు అందుగుల చంద్రయ్య, సహాయ కార్యదర్శిగా పఠాన్ గౌస్ మొహిద్దిన్ ఎన్నికయ్యారు. గురువారం స్థానిక పెన్షనర్స్ భవన్లో జరిగిన కార్యవర్గ సమావేశంలో వీరిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు నందా నరసింహయ్య మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను వేగవంతంగా పరిష్కారం చేయడానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వ ట్రెజరీ సంచాలకులు వెలువరించిన ఉత్తర్వుల ద్వారా కమ్యూటేషన్ రికవరీ కాలాన్ని 135 నెలలకు తగ్గించి పెన్షనర్లకు ఈనెల నుండే ప్రయోజనం కలిగించినందుకు హర్షాన్ని వెలిబుచ్చారు. గౌరవ అధ్యక్షులు మర్రెడ్డి మాట్లాడుతూ 135 నెలల తర్వాత పెన్షన్ రికవరీ కలిగిన వారందరికీ ప్రభుత్వం బకాయిలను చెల్లించడానికి తగిన కృషి చేస్తామన్నారు. ట్రెజరర్ గాలిబ్, లక్ష్మణరావు, జయరావు, సీతారామయ్య పాల్గొన్నారు.

వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో ఓవరాల్ ఛాంప్ శివాజీ వర్సిటీ

రన్నర్స్‌గా విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ - తృతీయ స్థానంలో నిలిచిన యూనివర్సిటీ ఆఫ్ కాలికట్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈనెల 26వ తేదీ నుంచి జరుగుతున్న సౌత్ వెస్ట్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ఓవరాల్ టీం ఛాంపియన్షిప్ ట్రోఫీని కొల్హాపూర్‌లోని శివాజీ యూనివర్సిటీ కైవసం చేసుకుంది. అలాగే రన్నర్స్‌గా విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ నిలిచింది. ఇక కేరళలోని యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ మూడో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ మేరకు పోటీల నిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ పిపిఎస్ పాల్ కుమార్ ఫలితాలను విడుదల చేశారు. ఇందులో బెస్ట్ లిఫ్టర్‌గా యూనివర్సిటీ ఆఫ్ ముంబైకి చెందిన క్రీడాకారిణి సౌమ్య దాల్వి కైవసం చేసుకున్నారు. అలాగే ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి చెందిన క్రీడాకారిణి టి. రేణుక స్ట్రాంగ్ ఉమెన్ కేటగిరి అవార్డును సొంతం చేసుకున్నారు. విజేతలకు ఉపకులపతి ఆచార్య కే. గంగాధరరావు, రెక్టర్ ఆచార్య కే. రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి గంగాధరరావు మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిన వారు నిరుత్సాహ పడకుండా మరొక పోటీలో గెలుపు కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. రిజిస్ట్రార్ సింహాచలం మాట్లాడుతూ పోటీల నిర్వహణకు మహిళలతోపాటు ఆయా యూనివర్సిటీల టీం మేనేజర్లు, టెక్నికల్ అఫీషియల్స్ సహకరించినందుకు అభినందించారు. పోటీల నిర్వహణ కార్యదర్శి క్రీడ నివేదికను సమర్పించారు. మూడు రోజులు జరిగిన ఈ పోటీలలో 365 మంది మహిళ క్రీడాకారులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారన్నారు. ముఖ్యంగా పోటీలు సజావుగా నిర్వహించేందుకు సహకరించిన టెక్నికల్ అఫీషియల్, మేనేజర్లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో క్రీడల నిర్వహణకు తోడ్పాటు అందించిన వీసీ, రెక్టర్, రిజిస్ట్రార్లకు కతజ్ఞతలు తెలియజేశారు.

బాలికలక అవగాహన కల్పిస్తున్న డాక్టర్ అనూష

పరిశుభ్రతపై బాలికలకు అవగాహన

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి వీవర్స్ కాలనీ ఎంటీఎంసీహైస్కూల్లో స్థానిక గణపతి నగర్లోని ఇందిరా నగర్ యూపీహెచ్సీ ఆధ్వర్యంలో గురువారం బాలిక రక్ష కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు ఋతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష మాట్లాడుతూ పీరియడ్స్ సమయంలో అపరిశుభ్రమైన పద్ధతులు పునరుత్పత్తి మార్గంలో ఇన్ఫెక్షన్లకు దారితీస్తాయన్నారు. బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఉపయోగించిన ఉత్పత్తులను పేపర్లో చుట్టి బయట ఎల్లో డస్ట్ బిన్‌లో వేయాలన్నారు. క్రమ పద్ధతిలేని పిరియడ్స్ వస్తున్నప్పుడు, ఎనిమిది రోజులకు మంచి బ్లీడింగ్ అయిన సమీపంలోని హెల్త్ సెంటర్లో ప్రభుత్వ అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనూష అన్నారు. కార్యక్రమంలో ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ రాజేశ్వరి, హెల్త్ సూపర్వైజర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని సుందరయ్య నగర్‌లో గురువారం భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసే పక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి 102 మందికి కొత్తగా కార్డులు మంజూరు చేశారు. కార్యక్రమంలో ఉప కమిషనర మూర్తి, భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) నాయకులు సిహెచ్ భుజంగరావు, బి చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, కే కరుణాకర్ రావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఉచిత సంజీవని ఆరోగ్య రథం మెడికల్ క్యాంపునకు విశేష స్పందన లభించినది. మండల కేంద్రం దుగ్గిరాలలోని అలీ నగర్ మసీదు వద్ద గురువారం నిర్వహించిన ఈ క్యాంపులో సాయంత్రం వరకు 102 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బిపి షుగర్‌తో పాటు అనేక రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వచ్చిన వారందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానికులు పటాన్ జున్నుఖాన్ పఠాన్ లియా ఖత్ ఖాన్ షేక్ మస్తాన్ షేక్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ జనశక్తి పార్టీ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి

కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదల అభ్యున్నతి కోసం పనిచేసే పార్టీ లోక్ జనశక్తి పార్టీ అని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతా వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మంగళగిరి బైపాస్ రోడ్ లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు నిర్వహంచారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. 2029 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో లోక్‌జనశక్తి పార్టీ పోటీ చేసి విజయం సాధిస్తుందని అన్నారు. గిరిజన నాయకులు మాదిగాని గురునాథం మాట్లాడుతూ రామ్ విలాస్ పాశ్వన్ రాకతో దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణాల పేదలలో సంచలనాత్మక మార్పు వచ్చిందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేడిద ప్రకాష్ బాబు, ఎ.యోహన్, గోలి శారద, దున్నవ విజయ్ కుమార్, వైకుంఠం రత్నకుమారి, జొన్నలగడ్డ విజయ్ కుమార్ వై.రాజ్ కుమార్, కారుమంచి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని కుప్పురావు కాలనీకి చెందిన అందే సరోజిని అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించారు. ఆమెకు మణిపాల్ హాస్పటల్‌లో

చికిత్స నిమిత్తం రూ. 5 లక్షల 50 వేలు ఎల్వోసీ చెక్కును బాధిత కుటుంబానికి స్థానిక నాయకుల ద్వారా గురువారం అందజేయించారు. ఇటీవల వివిధ ఆసుపత్రులలో వైద్యం చేయించుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు అందజేశారు. 22వ వార్డుకు చెందిన సాయన రాజశ్రీ కుమార్తె నమస్వీకి రూ1,05,917, 24వ వార్డుకు చెందిన మంద్రు సామ్రాజ్యంకు రూ.1,08,600 చెక్కులు మంజూరు కాగా టీడీపీ నాయకులు వారి కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. కార్యక్రమంలో టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, నాయి బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివశేషయ్య, పాల్గొన్నారు.

కోటి దిపోత్సవంలో వర్సిటీ విద్యార్థుల నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ డాన్స్ విభాగం (భరతనాట్య) విద్యార్థులు హైదరాబాదులో జరిగిన కోటి దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యక్షగాన సాంప్రదాయంలో ఆంగిక, వాచిక, ఆహార సాత్విక అభినయాలతో భక్తుల మనసులను గెల్చుకున్నారు. కాంతారాగా నిక్షిత వరాహముగా రంగమణి , హిరణ్య, హెరిన్యాశులుగా విజిత పలుగురు యూనివర్సిటీ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. కోటి దీపోత్సవ కార్యక్రమ కార్యనిర్వహణ అధికారి విద్యార్థులకు యూనివర్సిటీ అధ్యాపకులు ఎం.వి.విశ్వనాథ్ ను సత్కరించి ప్రశంసించారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ యూనివర్సిటీ వీసీ ఆచార్య గంగాధర రావు, రెక్టర్ రత్నషిలా మణి, రిజిస్ట్రార్ సింహాచలం డాన్స్ హెచ్ ఓ డి వరప్రసాద మూర్తి ఇచ్చిన ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా విసి గంగాధరరావు కోటి దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు.

తెనాలిలో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

నేరాలను నియంత్రణకే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా అడిషనల్ ఎస్‌పి జివి రమణమూర్తి తెలిపారు. జిల్లా ఎస్పి సతీష్ కుమార్ ఆదేశాలతో గురువారం తెనాలిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించామన్నారు. స్థానిక యడ్ల లింగయ్య కాలనీలో గురువారం తెనాలి డిఎస్‌పి జనార్ధనరావు, సిఐ రమేష్ బాబు, బెల్లం శ్రీనివాసరావు, రాములు నాయక్, స్టేషన్ సిబ్బంది ఎనిమిది బృందాలుగా విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఉదయం 5:30 కే ప్రారంభమైన తనిఖీల్లో పోలీసులు ఎందుకు వచ్చారో తెలియక స్థానికులు తికమక పడ్డారు. ఇంటింటికీ తిరిగి కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనుమానాస్పద వ్యక్తులపై స్పెషల్ నిఘా ఉంచామన్నారు.

తనిఖీల్లో అడిషనల్ ఎస్పి రమణమూర్తి, డిఎస్పి జనార్ధనరావు

కాలనీలో సరైన దస్త్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలను, 5 ఆటోలను సీజ్ చేశామని అడిషనల్ ఎస్పీ తెలిపారు. అంతేకాకుండా ఐదుగురు రౌడీ షీటర్లను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఎటువంటి అల్లర్లకు పాల్పడవద్దని వారిని హెచ్చరించారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా పెట్టామని, కాలనీలో గుర్తు తెలియని వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని సూచించారు. గంజాయి, మత్తుమందు కారణంగా యువత చెడిపోతున్నారని కాలనీ వాసులకు వివరించారు. అసాంఘిక కార్యకలాపాలు పట్ల పోలీస్ వ్యవస్థ కఠినతరంగా ఉంటుందన్నారు. శాంతి భద్రతల సమస్యలకై పోలీసు అధికారులను సంప్రదించాలని కోరారు. నేరాలు నియంత్రణకే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు

రేపు పింఛన్ల పంపిణీ : కమిషనర్

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్‌టిఆర్ భరోసా సామజిక భద్రతా ఫించను పథకానికి సంబంధించి డిసెంబర్ నెల పింఛను 1వ తేదీ ఆదివారం వచ్చినందున అక్టోబర్ 30వ తేదీన శనివారం పింఛను పంపిణీ చేస్తామన్నారు. శనివారం ఉదయం గం.6.00 ల నుండే ఎంటిఎంసి పరిధిలో పింఛను పంపిణీ చేయబడు తుందని కమిషనర్ ఎస్ ఆలిం భాష గురువారం తెలిపారు. వివిధ రకాలైన 12,977 పెన్షన్లను ఇంటింటికి తిరిగి సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ జరుగుతుందని తెలిపారు.

10 నాటికి వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు

రోడ్లు, డ్రెయిన్లపై ఆక్రమణలు తొలగించాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో డిశంబర్ 10వ తేదీ నాటికి వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. వార్డు సచివాలయ కార్యదర్శులు సమిష్టిగా తమ సచివాలయ పరిధిలో రోడ్లు, డ్రైన్ల మీద ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. గురు వారం కమిషనర్ చాంబర్‌లో లాలాపేట, పట్నంబజార్ వార్డ్ సచివాలయ కార్యదర్శులతో ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్, డ్రైన్లమీద ఆక్రమణల వలన పూడిక తీయడటానికి వీలులేక, మురుగు పారుదలకు ఆటంకంగా ఉండడం వలన అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఇప్పటికే దశల వారీగా నగరంలోని పలు ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపు చేపట్టామ న్నారు. డిశంబర్ 10వ తేదీ నాటికి గుర్తించిన ప్రాంతాల్లో వెండింగ్ జోన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఆక్రమణలు తొలగించిన ప్రాంతాల్లో తిరిగి ఏర్పాటు చేయకుండా సచివాలయ కార్యదర్శులు సమిష్టిగా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురైతే తక్షణం తమ దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే పోలీసుల సహ కారం తీసుకోవాలన్నారు. కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

వర్సిటీలో రేపు ఫొటోగ్రఫీ డే

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో 132వ ప్రపంచ పిక్టోరియల్ ఫోటోగ్రఫీ వేడుకలు ఈనెల 30న నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం తెలిపారు. ఈ వేడుకల్లో 25 మందికి మెమోరియల్ అవార్డులను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈ వేడుకలను జర్నలిజం విభాగంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఫోటోగ్రఫీ రంగంలో కొనసాగిన వారికి ఫోటో కాంటెస్ట్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఫోటోగ్రఫీలో నిష్ణాతులై ఉండి మరణించిన వారి పేరు మీద 25 మెమోరియల్ అవార్డులకు ఫోటోలు ఎంపిక చేసినట్లు వివరించారు. అవార్డులు పొందిన ఛాయ చిత్రాల ప్రదర్శనను ఈ వేడుకల్లో నిర్వహిస్తామని ప్రకటించారు. విజేతలకు బంగారు పతకంతో పాటు నగదు బహుమతులను కూడా ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా అందజేయనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా గురువారం అవార్డులు పొందిన వారి వివరాలు ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం .సురేష్ కుమార్, జర్నలిజం విభాగం ఇన్చార్జి డాక్టర్ జె .మధుబాబు, ఫోటోగ్రఫీ కోర్స్ అతిధి ఆధ్యాపకులు టి. శ్రీనివాస్ రెడ్డి, ఫోటోగ్రాఫర్ జి. సునీల్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను తక్షణం పరిష్కరించాలి

అధికారులకు పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సంబంధిత మండల అధికారులను ఆదేశించారు. గురువారం నరసరావపేట రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ సమావేశం మంది రంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయం, ఇతర మంత్రుల కార్యాలయం నుండి వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారానికై వీఆర్వోలు మరియు క్రింది స్థాయి సిబ్బందికి ఫిర్యాదులు పరిష్కార విషయంలో ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ని నిర్వహించాలని సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారికి సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు మరియు ఇతర అవసరాల నిమిత్తం నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఐదు కిలోమీటర్ల పరిధిలో ప్రభుత్వ భూములను గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రజా ఫిర్యాదులు పరిష్కరించే విధంగా అర్జీదారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలన్నారు. అర్జీదారులతో సహృద్భావ వాతావరణంలో మసలుకోవాలన్నారు. రెవెన్యూ సంబంధిత విషయాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతివారం ప్రజా ఫిర్యాదుల దినోత్సవ సందర్భంగా వస్తున్న అర్జీలలో 70, 80 శాతం భూసంబంధిత మరియు రెవెన్యూ సంబంధించినవి ఉంటున్నాయి అన్నారు. మండల స్థాయిలో వచ్చే ఫిర్యాదులను అక్కడే పరిష్కరించేలా చూడాలన్నారు. రీ ఓపెన్ కేసుల విషయంలో అప్రమత్తతో వ్యవహరించి పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, జిల్లా రెవెన్యూ అధికారి మురళి, నరసరావుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత మండల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

కిట్స్‌లో ఘనంగా యువ ఉత్సవ్

ప్రజాశక్తి-గుంటూరు

నెహ్రూ యువ కేంద్రం గుంటూరు, కిట్స్ ఇంజినీరింగ్ కాలేజి సంయుక్తంగా యువ ఉత్సవ్-2024 వింజనంపాడు కిట్స్ కాలేజీలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువ తకు భారత్ -2047 అనే థీమ్‌తో పెయింటింగ్, రైటింగ్, మొబైల్ ఫోటోగ్రఫీ, ఉపన్యాసం, సైన్స్‌మేళా సాంస్కృతిక కార్యక్రమాలలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కొయ సుబ్బారావు మాట్లాడుతూ యువత చేతుల్లోనే దేశభవిత అని, వారి శక్తిని మనం సరైన దారిలో ఉపయోగించడం ద్వారా భారతదేశాన్ని అగ్రగామిగా నిలపవచ్చన్నారు. యువత నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుని, ప్రతిభను ప్రదర్శించడానికి ఇలాంటి యూత్ ఫెస్టివల్ చక్కటి వేదిక అని తెలియజేశారు. నెహ్రూ యువకేంద్రం గుంటూరు జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు అయిన సందర్భంగా స్వాతంత్ర్య పోరాట విలువలను పునరుజ్జీవింపజేయడం, యూత్‌క్లబ్ సభ్యులు జాతీయస్థాయి వరకు తమతమ ప్రతిభను ప్రదర్శించడానికి ఈ యువత ఉత్సవ్ ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు మాట్లాడుతూ యువత ప్రశ్నించే గుణం అలవర్చుకోవడం వలన జీవితంలో పైకి ఎదుగుతారని తెలిపారు. కళాశాల సెక్రటరీ కె.శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు మానసికోల్లోసాన్ని ఇస్తాయని అన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ కె.చంద్రారెడ్డి, ఈవెంట్ కో-ఆర్డినేటర్ పి.సరళ పాల్గొన్నారు. అనంతరం విజేతలకు నగదు బహుమతులు, షీల్డ్స్, ప్రశంసాపత్రాలు అందచేశారు.

విజేతలకు బహుమతులు అందచేస్తున్న కిట్స్ కాలేజి చైర్మన్ తదితరులు

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలి

ప్రజాశక్తి-గుంటూరు

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీవో 36 ప్రకారం పారిశధ్య కార్మికుల వలె జీతాలు పెంచాలని గురువారం గుంటూరు తూర్పు నియోజ కవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్, నగర కమిషనర్ పులి శ్రీనివాసులుకు ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) నాయకులు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇంజినీరింగ్ కార్మికులకు జీతాలు పెంచకుండా మోసం చేసిందన్నారు. మున్సిపాలిటీలలో ఇంజినీరింగ్ విభాగంలో వాటర్‌వర్క్స్, స్ట్రీట్ లైటింగ్, టౌన్‌ప్లానింగ్ దళం, పార్క్ వర్కర్లు తదితర విభాగాలలో ప్రమాదకరమైన పనులు చేస్తున్న కార్మికులు కూడా ఉన్నారని, తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలోనైనా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచి న్యాయం చేయాలని కోరారు. కాంట్రాక్ట్ వర్కర్స్ రెగ్యులేషన్ అండ్ అబాలిషన్ యాక్ట్ -1970 ప్రకారం శాశ్వత స్వభావం కలిగిన పనులలో ప్రమాదకరమైన పనులు చేస్తున్న మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరారు. ఇంజినీరింగ్ విభాగంలో ప్రమాదకరమైన పనులు చేస్తున్న వారికి రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గత సమ్మె కాలం ఒప్పందాలైన రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రమాద మరణ ఎక్స్‌గ్రేషియో పెంపు, దహన సంస్కార ఖర్చులు పెంపునకు సంబంధించిన జీవోలు వెంటనే ఇచ్చే విధంగా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పూనేపల్లి శ్రీనివాసరావు, షేక్.రసూల్, కె.నరసింహారావు, కె.మరియదాస్, తమ్మిశెట్టి రాంబాబు, కాటంరాజు, రత్నబాబు, టౌన్ ప్లానింగ్ నాయకులు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, సురేష్, చినబాబు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ధాన్యం సేకరణపై మిల్లర్లతో జేసీ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

ధాన్యం సేకరణ ఏర్పాట్లపై రైస్ మిల్లర్లతో జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ గురువారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు అందరూ తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీలు రెండ్రోజుల్లో సమర్పించాలని, ధాన్యం సేకరణకు తగినంత మేర గోనెసంచులను సమకూర్చుకొని ఎక్కడ అవసరం ఉందో ఆ రైతు సేవా కేంద్రానికి తరలించాలని ఆదేశించారు. కోతలు ముమ్మరంగా జరుగుతున్న తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల, కొల్లిపర, తెనాలి మండలాల్లో రైతులు ధాన్యం ఆరబోసి ఉంచారని, అలాంటి ధాన్యం వర్షాలకు పాడవకుండా ఉండేందుకు మిల్లులకు తరలించాలని పౌరసంఘరాల శాఖ అధికారుల్ని ఆదేశించారు. ధాన్యం తరలించే వాహనాలకు ఎలాంటి జిపిఎస్ సదుపాయం అవసరం లేదనే నిబంధన గురువారం నుండి అమల్లోకి వచ్చిందని, కావున ఏ వాహనం అయినా రైస్ మిల్లర్లు సమకూర్చాలన్నారు. జిల్లాలో ఏ ఒక్క రైతు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకొని నష్టపోకూడదని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న కనీస మద్దతు ధర గ్రేడ్ ఎ రకానికి రూ.2320లు, కామన్ రకానికి రూ.2300లు అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు.

మాట్లాడుతున్న జేసీ భార్గవ్‌తేజ

హిందూ ఫార్మసీలో ముగిసిన వారోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో 63వ జాతీయ ఫార్మసీ వారోత్సవ వేడుకలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్, ఇండియన్ జర్నల్ ఆఫ్ ఫార్మసీ ఎడిటర్ డాక్టర్ ఎస్.విద్యాధర హాజరయ్యారు. డాక్టర్ విద్యాధర మాట్లాడుతూ హిందూ ఫార్మసీ కళాశాలకు న్యాక్ గుర్తింపు వచ్చిన సందర్భంగా కళాశాల యాజమాన్యానికి, అభినందనలు తెలియ చేశారు. గత 3ఏళ్ల నుండి ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ యాంటి బయాటిక్ రెసిస్టన్స్, క్షయవ్యాధి నియంత్రణ, క్యాన్సర్ నివారణ లాంటి విషయాలపై చేపట్టిన అవగాహన కార్య క్రమాలను గురించి తెలియచేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు మాట్లాడుతూ ఔషధ రంగంలో పరిశోధనలు చేసి నూతన ఔషధాలను కనుగొన్న డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు వంటి శాస్త్రవేత్తల గురించి తెలుసుకొని ఫార్మసీ విద్యార్థులు స్ఫూర్తిని పొందాలని అన్నారు. జాతీయ ఫార్మసీ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం.వి.నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మా.డి. డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ విద్యాధరా

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-గుంటూరు

వికసిత భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో నూతన క్రీడావిధానాల ద్వారా క్రీడలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేష ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తున్నాయని జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారి నరసింహారెడ్డి అన్నారు. గురువారం స్థానిక కృష్ణ నగర్ లోటస్ ఆద్య పాఠశాల క్రీడా మైదానంలో గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ సహకారంతో ఉన్నత పాఠశాలల జిల్లా స్థాయి త్రోబాల్, కబడ్డీ పోటీలను నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరిస్తే మేథో సంపన్న విద్యార్థులుగా రాణిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు దీటుగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. బాలానంద కేంద్రం కార్యదర్శి నడింపల్లి గురుదత్ ప్రసంగించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ సొసైటీ కార్యదర్శి జివిఎస్ శివప్రసాద్, బాలానంద కేంద్రం కోశాధికారి జి.సంధ్యశ్రీ, లోటస్ ఆధ్యా డైరెక్టర్ పరుచూరి వెంకటేశ్వరరావు, అకడమిక్ డైరెక్టర్ వై.ఉమాదేవి, ప్రిన్సిపల్ వేణుశ్రీ పాల్గొన్నారు.

క్రీడాకారుల్ని పరిచయం చేసుకుంటున్న డిఎస్‌డిఒ నరసింహారెడ్డి తదితరులు

పాలిమర్‌లతో కాలుష్యం తగ్గించవచ్చు

ప్రజాశక్తి-గుంటూరు

జీవశక్తితో సులభంగా కరిగే పాలిమర్‌ను అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని పూణెలోని సోమయ్య విద్యావిహార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సి.వి.అవధాని అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో 'ఫ్రాంటియర్స్ ఇన్ పాలిమర్ సైన్స్ అండ్ టెక్నాలజీ' అనే అంశంపై మూడు రోజుల జాతీయ సదస్సు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సి.వి.అవధాని మాట్లాడుతూ పాలిమర్ సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం ఎన్నో విధాలుగా ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తుందన్నారు. వైద్య రంగంలో ఉపయోగించే పాలిమర్స్ మన్నికైన ఔషధ డెలివరీ వ్యవస్థల అభివృద్ధికి, మెరుగైన సర్జికల్ పరికరాల అభివృద్ధికి తోడ్పడతాయన్నారు. అధునాతన పాలిమర్‌లు సౌరప్యానెల్స్, బ్యాటరీలు, సెన్సార్ల తయారీలో కూడా ఉపయోగపడతాయన్నారు. కేరళలోని సెయింట్ బెర్చ్‌మన్స్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రెంజిత్‌థామస్ మాట్లాడుతూ పాలిమర్‌లు ప్లాస్టిక్, రబ్బర్, ఫైబర్స్, ప్యాకేజింగ్, మెడికల్ పరికరాలు వంటి అనేక విభాగాల్లో వినియోగిస్తారని తెలిపారు. ప్లాస్టిక్ కాలుష్యానికి ప్రత్యామ్నాయంగా బయో పాలిమర్‌లు కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. భువనేశ్వర్ ఐఐటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.విజయకృష్ణ మాట్లాడుతూ మెడికల్ డయాగ్నోస్టిక్స్, కేన్సర్ చికిత్స, ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీలలో వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. రీసైక్లింగ్ చేసిన పాలిమర్‌ల ద్వారా పర్యావరణ రక్షణకు తోడ్పడవచ్చన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హైదరాబాద్‌లోని ఐఐసీటీ సైంటిస్ట్ డాక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, విజ్ఞాన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న అతిథులు

భాష్యం బ్లూమ్స్‌లో థాంక్స్ గివింగ్ డే

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులకు చిన్ననాటి నుండే చదువుతో పాటు సేవా దృక్పథాన్ని అలవరచేందుకు భాష్యం విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయని భాష్యం బ్లూమ్స్ జెడ్‌ఈవో వరలక్ష్మీ అన్నారు. గురువారం భాష్యం టాడ్లర్స్‌లో విద్యార్థులు థాంక్స్ గివింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు నిత్యం తమకు సేవలందించే ఉపాధ్యాయేతర సిబ్బందికి ఆహార పదార్థాలు అందించి కృతజ్ఞతలు వ్యక్తపరిచారు. తమ తోటి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. అలాగే నిరాశ్రయులైన వారికోసం తమ వంతు పండ్లు, దుప్పట్లు, ఆహార పదార్థాలను సేకరించి అనాథాశ్రమానికి అందజేశారు. కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ కవిత పర్యవేక్షించారు.

సిబ్బందికి భోజనం అందచేస్తున్న చిన్నారులు

చలపతిలో ఎంటర్‌ప్రెన్యూర్ వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు కెరీర్‌కు సంబంధించి ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎదగాలనే అంశంపై గురువారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌నకు కేంద్ర ప్రభుత్వ ఎంఎస్‌ఎంఈ మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.సి.చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు సరికొత్త నూతన ఆలోచనలతో స్కీమ్స్‌ను తయారు చేసుకొని, ఆ స్కీమ్స్‌ను ఎంఎస్‌ఎంఇ వారికి అందజేస్తే వారికి కావాల్సిన పెట్టుబడి అందచేస్తామన్నారు. నమ్మకం, పట్టుదల, కష్టపడి పనిచేసే తత్వం పెంపొందించుకోవాలని, చిన్న చిరిశ్రమలు స్థాపించి పది మందికి ఉద్యోగావకాశాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ యం.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మంచి ఆలోచనలు పెంపొందించుకోవాలని, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ చందు రవిశంకర్ పాల్గొని విద్యార్థులకు సూచనలు చేశారు.

మాట్లాడుతున్న కె.సి.చౌదరి